అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 10 సెప్టెంబర్ 2023 పేజీలు : 04

# స్కిల్ స్కాం ఘనత చంద్రబాబుది

- స్టేలతో గడిపిన చంద్రబాబు నేడు పాపం పండింది
- నిప్పు కాదు.. చంద్రబాబు తుప్పు - వైసీపీ ముఖ్య నేతలు



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ ముఖ్య నేతలు

**అనంతపురం సిటీ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**
టిడిపి హయాంలో జరిగిన స్కిల్ స్కాంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రధాన పాత్ర పోషించారని, వైసీపీ ముఖ్య ప్రజా ప్రతినిధులు పేర్కొన్నారు. జిల్లా వైకాపా కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎంపి గోరంట్ల మాధవ్, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2014 నుంచి 19 వరకు ఉన్న టీడీపీ ప్రభుత్వంలో జరిగిన అతిపెద్ద స్కాంలలో స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం ఒకటని స్పష్టం చేశారు. షెల్ కంపెనీల ద్వారా రూ.371 కోట్లను మళ్లించి వీటి ద్వారా లబ్ది పొందింది చంద్రబాబు మాత్రమేనని వారు పేర్కొన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కితే లబ్దిదారుల ఖాతాలో డబ్బులు జమా అవుతున్నాయన్నారు. గతంలో చంద్రబాబునాయుడు బటన్ నొక్కితే అటు తిరిగి ఇటుతిరిగి చంద్రబాబు ఖాతాలలో చేరేవని విమర్శించారు. చంద్రబాబునాయుడు తన తప్పు బయటపడేంత వరకు ఎల్లో మీడియా ద్వారా తాను నిప్పునని ప్రచారం చేసుకున్నాడని, ప్రస్తుతం స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో చంద్రబాబునాయుడు అరెస్టు కాగానే చంద్రబాబునాయుడు నిప్పు కాదు తుప్పు అని రా ష్ట్ర ప్రజలంతా గుర్తించారన్నారు. స్కిల్‌గా షిల్డ్‌గా అవినీతికి పాల్పడిన ఘనత దేశంలో చంద్రబాబునాయుడుకు మాత్రమే దక్కుతుందని ఎద్దేవా చేశారు. గతంలో తన అనుకూల వర్గాల ద్వారా అనేక కేసులలో స్టేలు పొందిన చంద్రబాబునాయుడు పాపం నేడు పండిందని వారు స్పష్టం చేశారు. చంద్రబాబునాయుడుని అరెస్టు చేయగానే గగ్గోలు పెడుతున్న వారి అనుకూల మీడియా, అనుకూల పార్టీల నేతలు చట్టాలకు చంద్రబాబునాయుడు అతీతుడా అని గుర్తించాలని సూచించారు. చంద్రబాబునాయుడు ఎన్ని జిమ్మిక్కులు చేసినా చట్టం నుంచి తప్పించుకోలేరని వారు స్పష్టం చేశారు. విలేకర్ల సమావేశంలో ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఏడిసిసి బ్యాంకు చైర్మన్ పామిడి వీరాంజినేయులు, వైసీపీ నేతలు గోపాల్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, ధనుంజయ యాదవ్, నరేందర్‌రెడ్డి, జడ్పిటిసి జూటూరు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్దాల కల నేరవేర్చిన మంత్రి ఉషాశ్రీచరణ్

- బ్రహ్మసముద్రంకు బీటిరోడ్డు నిర్మాణంకు భూమిపూజ చేసిన మంత్రి



భూమిపూజ చేస్తున్న మంత్రి

**బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 09 ప్రభాతవార్త,**
బ్రహ్మసముద్రం నుండి కళ్యాణదుర్గంకు వెళ్ళాలంటే ప్రజలు, అధికారులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యం లో దశాబ్దాలుగా గుంతలమయమై ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నా రహదారికి మోక్షం కలిగింది కళ్యాణదుర్గం ఎంయల్ఎ, మంత్రి ఉషాశ్రీచరణ్ చలువతో ఐదుకట్లు మీదుగా బ్రహ్మ సముద్రంకు వచ్చే రహదారి బీటి రోడ్డు నిర్మాణానికి మంత్రి చలువతో 3.5 కోట్లవ్యాయంతో బీటిరోడ్డు నిర్మా ణానికి శనివారం మంత్రి ఉషాశ్రీచరణ్ భూమిపూజచేసి పనులను మెదలు పెట్టారు. కళ్యాణ దుర్గం ప్రజాప్రతి నిధులు జడ్‌పిటీసి ప్రభావతి, ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి, కన్వీనర్ బసవరాజు తదితరులు కార్యకర్తలు నాయకులు బ్రహ్మసముద్రంకు బీటిరోడ్డు మంజూరుకు కృషిచేసిన మంత్రికి ధన్యవాదాలు తెలిపారు

# చంద్రబాబు అరెస్టు అప్రజాస్వామికం

**ధర్మవరం టౌన్: సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**
స్కిల్ డెవలప్‌మెంట్ కేసు పేరుతో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అరెస్టు చేయడం అప్రజాస్వామికమని మాజీ ఎంఎల్ఎ గోనుగుంట్ల సూర్యనారాయణ ఆరోపించారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టును తీవ్రంగా ఖండించారు. సుదీర్ఘ రాజకీయ జీవితంతో పాటు 14 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసి ప్రపంచదేశాల అగ్ర నేతలు, ప్రముఖ ఆర్థిక వేత్తల మన్ననలు పొందిన చంద్రబాబునాయుడు మచ్చలేని మహానాయకుడని ఆయన కీర్తించారు. అవినీతి అక్రమాలను సహించని చంద్రబాబు స్కిల్ డెవలప్‌మెంట్ పథకంలో అవినీతికి పాల్పడినట్లు పేర్కొనడం సహేతుకం కాదన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చినప్పటినుండి ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బనాయించి టిడిపి నేతలను జైలుకు పంపుతున్న విషయం తెలిసిందేనన్నారు. ఈ క్రమంలోనే చంద్రబాబును ఎలాగైనా జైలుకు పంపాలన్న కక్ష సాధింపుతో శనివారం అరెస్టు చేశారని వారు ఆరోపించారు. కనీసం నోటీసు ఇవ్వకుండా, ఎఫ్ఐఆర్‌లో పేరు నమోదుచేయకుండా అక్రమంగా అరెస్టు చేసి కక్ష తీర్చుకున్నారని వాపోయారు. తీవ్రవాది, ఉగ్రవాది కాని చంద్రబాబునాయుడును అర్ధరాత్రి అరెస్టు చేయడం అధికారపార్టీ దుర్నీతికి నిదర్శనమని తెలిపారు. ప్రతిపక్షాలను అణగదొక్కే లక్ష్యంతోనే జగన్ ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులపై కేసులు బనాయిస్తోందని వాపోయారు. పారదర్శకంగా రాష్ట్రాన్ని పాలించిన చంద్రబాబు అవినీతికి పాల్పడినట్లు చెబుతున్న ప్రభుత్వ మాటలను ప్రజలు నమ్మరన్నారు. దేశ రాజకీయాలను సైతం ప్రభావింతం చేసే చంద్రబాబు ఘనతను గుర్తించాలని సూచించారు. ఆర్థిక నేరాలతో జైలుకు వెళ్ళి వచ్చిన జగన్ ప్రతిపక్ష నేతను సైతం జైలుకు పంపాలన్న ధ్యేయంతోనే అరెస్టు చేసినట్లు తెలిపారు. ఎవరు ఎన్ని పన్నాగాలు పన్నినా ఈ సారి ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా అధికారం చేజిక్కించుకుంటారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అరవిందరెడ్డి, డిష్ రాజు, నారాయణస్వామి, దుస్సా క్రిష్ణ, గోపాల్,గిరిధర్, రాస్తాటి రాము తదితరులు మాట్లాడారు.



మాట్లాడుతున్న గోనుగుంట్ల సూర్యనారాయణ

# చంద్రబాబు అరెస్టుపై భగ్గుమన్న తెలుగు తమ్ముళ్లు

- టీడీపీ నేతల అరెస్టులు..పోలీస్‌స్టేషన్లకు తరలింపు
- సినిమా పక్కీలో గోడ దూకిన పల్లె రఘునాథరెడ్డి



ఎన్ఎస్ గేటు వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత









**అనంతపురం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో**
టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుని శనివారం తెల్లవారు జామున నంద్యాలలో సిఐడి పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో తెలుగు తమ్ముళ్లు ఆగ్రహావేశాలకు గురై నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. పలు చోట్ల రహదారుల దిగ్బంధనం, దిష్టిబొమ్మ దగ్ధం లాంటి నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. పోలీసులు ముందస్తుగా మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ఇతర టీడీపీనేతలను ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం, గృహ నిర్బంధాలు చేయడం లాంటి సంఘటనలతో నిరసన కార్యక్రమాలను పోలీస్ యంత్రాంగం కట్టడి చేశారు. మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పివికెకె కాలేజీలో గృహ నిర్బంధంలో ఉంటూ పోలీసుల కళ్లుగప్పి గోడ దూకి వాహనాల్లో వెళ్లి బుక్కపట్నంలో నిరసన కార్యక్రమానికి దిగారు. అక్కడ పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. మాజీమంత్రి పరిటాల సునీత స్వగ్రామమైన వెంకటాపురం నుంచి బయల్దేరి వచ్చి జాతీయ రహదారిపై టీడీపీ నేతలతో కలిసి నిరసన కార్యక్రమాలకు దిగారు. పోలీసులు మాజీ మంత్రి పరిటాల సునీతను అరెస్టు చేసి ధర్మవరం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ధర్మవరం టీడీపీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్‌ను అనంతపురంలోని అరవిందనగర్‌లో తమ నివాసం వద్ద ఉండగా పోలీసులు అరెస్టు చేసి త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతపురం మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరిని, ఇతర నాయకులను పోలీసులు అరెస్టు చేసి 4 టౌన్‌కు తరలించారు. అనంతపురం అర్బన్ బ్యాంకు చైర్మన్ జెఎల్ మురళీ, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ ఆదినారాయణ తదితరులను అనంతపురంలోని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. హిందూపురంలో టీడీపీ నాయకులు చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. గుత్తిలో టిడిపి సీనియర్‌నేత పెరుమాళ్ల జీవానందరెడ్డి ఇతర నాయకులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ విధంగా గుంతకల్లు, కళ్యాణదుర్గం, ఉరవకొండ, రాయదుర్గం, కదిరి, పుట్టపర్తి, ధర్మవరం, పెనుకొండ తదితర ప్రాంతాల్లో టీడీపీ నేతలు నిరసన కార్యక్రమాలకు దిగారు. పోలీసులు నేతలను అరెస్టు చేయడం, లేదా గృహ నిర్బంధం లాంటి సంఘటనలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా నేతలు మాట్లాడుతూ.. తమ నేతచంద్రబాబునాయుడుని సిఐడి పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని, రాజకీయంగా చంద్రబాబునాయుడుని ఎదుర్కొనలేక ఈ దారుణానికి పాల్పడ్డారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబునాయుడుపై కక్షసాధింపు చర్యలకు దిగిన వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

**విదేశాల్లో దాక్కుని చంద్రబాబును అరెస్టు చేయిస్తారా : మాజీ మంత్రి పరిటాల సునీత**

సీఎం జగన్ విదేశాల్లో దాకు ఉకని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుని అక్రమంగా అరెస్ట్ చేయిస్తున్నాడని మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టుపై ఆమె తీవ్రంగా స్పందించారు. నియోజకవర్గ వ్యాప్తంగా నేతలందరూ రోడ్డెక్కారు. పరిటాల సునీత కూడా వెంకటాపురం నుంచి ఎన్ఎస్ గేటు వద్దకు చేరుకుని ఆందోళనకు దిగారు. రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. టీడీపీ శ్రేణులు కూడా పెద్ద ఎత్తున తరలివచ్చారు. విషయం తెలుసుకున్న పోలీసులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు. సునీతను ఆందోళన విరమించాలంటూ విజ్ఞప్తి చేశారు. అయితే తాము శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్నామటూ సునీత తెలిపారు. ఈ క్రమంలోపోలీసులు, టీడీపీ నేతల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. పోలీసులు బలవంతంగా సునీతను అరెస్టు చేసి ధర్మవరం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ.. పోలీసుల తీరుపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా పని చేసిన వ్యక్తిని ఎలాంటి నిబంధనలు పాటించకుండా అర్ధరాత్రి ఎలా అరెస్టు చేస్తారని ప్రశ్నించారు. ఇంత అన్యాయంగా వ్యవహరిస్తున్న వైసీపీ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుంటుందన్నారు. సీఎం జగన్ ప్లాన్ ప్రకారం విదేశాలకు పారిపోయి, అక్కడ నుంచే చంద్రబాబును అరెస్టు చేయించారని మండి పడ్డారు. చంద్రబాబు తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ అవినీతికి పాల్పడలేదన్నది ప్రతి ఒక్కరికి తెలుసన్నారు. కచ్చితంగా న్యాయస్థానంలో ఈ కేసులు నిలబడవని సునీత అన్నారు.

**చంద్రబాబు అరెస్టు దుర్మార్గపు చర్య : మాజీ పిసిసి అధ్యక్షులు డా.సాకే శైలజానాథ్**



మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు దుర్మార్గపు చర్య అని మాజీ పిసిసి అధ్యక్షులు డా.సాకే శైలజానాథ్ పేర్కొన్నారు. శనివారం ఆయన చంద్రబాబు అరెస్టుపై స్పందిస్తూ.. రాజకీయాల్లోనూ ప్రజాస్వామ్యంలోనూ కక్ష సాధింపు చర్యకు చోటు లేదన్నారు. ఎఫ్ఐఆర్ లోను పేరు లేకుండా అరెస్టు చెయ్యడం చట్ట విరుద్ధమని ఇది అక్రమమే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాజకీయంగా ఎవరి పట్ల ఇలాంటి కక్ష సాధింపు చర్యలు చేపట్టలేదన్నారు. ప్రజాస్వామ్యం వ్యవస్థలో ప్రజాస్వామ్యాన్ని ఇబ్బంది కలిగించేలా చేయడం భావ్యంకాదన్నారు. చంద్రబాబు సామాన్య వ్యక్తి కాదు మాజీ ముఖ్యమంత్రిని ఒక సాధారణ వ్యక్తిలాగా అరెస్టు చేసిన తీరును ఖండిస్తున్నామన్నారు.

# ప్రజానేత చంద్రబాబునాయుడుని అక్రమ అరెస్టు సిగ్గుచేటు

- సీఎం జగన్ జైల్లో ఉన్నాడు.. కాబట్టే అందరూ జైల్లో ఉండాలి ఇది జగన్ తీర్పు..
- వైసీపీ వైఫల్యాలను ఎండగడితే అక్రమ అరెస్టులా..? అరెస్టు చేసిన బాబు గారిని ఒక్కరోజు కూడా స్టేషన్‌లో ఉంచనివ్వం..
- ఏపి సీఎం డౌన్‌డౌన్ అంటూ గుత్తి గేట్స్ కాలేజ్ హైవేను నిర్బంధం చేసిన పెరుమాళ్ల జీవానందరెడ్డి
- బాబుని వెంటనే విడుదల చేయాలి.. టిడిపి సీనియర్ పిజెఆర్ డిమాండ్.. - పిజెఆర్‌ని అరెస్టు చేసిన గుత్తి పోలీసులు



నిరసన తెలియజేస్తున్న పెరుమాళ్ల జీవానందరెడ్డి తదితరులు



పెరుమాళ్ల జీవానందరెడ్డిని పోలీసులు అరెస్టు చేస్తున్న దృశ్యం

**గుత్తి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**
వైఎస్ఆర్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండ కడుతున్న తెలుగుదేశం పార్టీ అధికార ప్రజా నేత నారా చంద్రబాబునాయుడుని అరెస్టు చేయడం సిగ్గు చేటని గుంతకల్లు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పిజెఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులను పోలీసులు హౌస్ అరెస్టులు రహదారిలో అరెస్టులు చేస్తున్నప్పటికీ, నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుపై గుత్తి గేట్స్ కాలేజ్ నేషనల్ హైవేను నిర్బంధం చేసిన పెరుమాళ్ల జీవానందరెడ్డి ఆయన సైన్యం, ఏపి సీఎం డౌన్‌డౌన్ అని బాబుని వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేశారు. ఒక గంట వాహనాలు ఎక్కడికి అక్కడ నిలిచిపోయి మూడు కిలోమీటర్ల మేర నిలిచిపోయిన వాహనాలు, జీవానందరెడ్డి మాట్లాడుతూ.. సీఎం జగన్‌రెడ్డి అక్రమ దారుడు ఏ మచ్చ లేనటువటి చంద్రుడు మా అధినేత నారా చంద్రబాబునాయుడుని అక్రమ అరెస్టు చేయడం ఏంటన్నారు. సీఎం జగన్‌రెడ్డి జైల్లో ఉన్నాడు. కాబట్టి అందరూ జైల్లో ఉండాలనుకున్న జగన్ తీర్పుకు పోలీసులు వత్తాసు పలుకుతున్నారన్నారు. అన్యాయాలు అక్రమ అరెస్టులు భూదందాలు ఇసుక మాఫియా లిక్కర్ మాఫియా ఇన్ని అల్లాకుల్లాలు జరుగుతుంటే వాటిని అన్నింటినీ కూడా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రశ్నిస్తున్నారని ఆయన్ని ఈ రోజు అక్రమంగా అర్ధరాత్రి పోలీసులు అందరూ ముట్టడి చేసి ఏదో తప్పుడు కేసులు అన్ని ఆయన మీద ఆరోపణలు చేస్తూ అరెస్టు చేయడం జరిగింది. ఆయన మూడుసార్లు ముఖ్యమంత్రి నిరంతరం ప్రజల మద్య నడుస్తున్న వ్యక్తి అటువంటి వ్యక్తిని హుందాగా చేయవలసినటువంటివి ప్రక్రియ లేదా పోలీసులు నోటీసులు ఇవ్వవచ్చు. నోటీసులకి రిప్లై ఇవ్వకపోతే మీరు ఆయన్ని అరెస్టు చయోలి, అక్రమంగా అరెస్టు చేయడానికి అర్ధరాత్రి అరెస్టు చ ఏయడానికి ఆయన ఏమన్నా మాఫియా అధ్యక్షుడు అనుకున్నారా మీరు, ఆయన ప్రజా నాయకుడు ప్రజాసేవకుడు ఐదు కోట్ల ఆంధ్రుల మనసు దోచుకున్న మంచి వ్యక్తి అని అన్నారు. నారా చంద్రబాబునాయుడుని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బాబు కోసం ఇందాకైనా పోరాడేకి పసుపు దళం సిద్ధంగా ఉందన్నారు. పెరుమాళ్ల జీవానందరెడ్డిని గుత్తి పోలీసు లు అరెస్టు చేశారు. అనంతరం పిజెఆర్ విడుదల అయ్యారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పిజెఆర్ సైన్యం పాల్గొన్నారు.

# సత్యసాయి జిల్లాలో టిడిపి నేతల హోరు

- నేతలు అరెస్ట్ - అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ చర్యలు





నాలుగురోడ్లకూడలిలో పడుకొని నిరసన వ్యక్తం చేస్తున్న మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి , రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న తెదేపా జిల్లా అధ్యక్షులు పార్థసారధి

**శ్రీసత్యసాయి జిల్లా, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త**
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడును నంద్యాలలో అక్రమంగా అరెస్ట్ చేశారంటూ జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయా నియోజకవర్గాల్లో హోరెత్తించారు. ముఖ్యంగా ఆయా నియోజకవర్గ కేంద్రాలు, మండల కేంద్రాలలో ధర్నాలు, నిరసనలు, బంద్‌లతో పలు ప్రాంతాలలో శాంతియుతంగా మరికొన్ని ప్రాంతా లలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మలు దగ్ధం చేస్తూ ముఖ్యమంత్రి డౌన్ డౌన్...నిరంకుశ పరిపాలన నశించాలంటూ నినాదాలతో ప్రధాన కూడళ్ళను దిగ్బంధం చేశారు. జిల్లాలోని కొత్తచెరువులో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి అనంతపురం నుండి నేరుగా కొత్తచెరువు విచ్చేసి నాలుగురోడ్ల కూడలిలో బైఠాయించి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద నల్లబ్యాడ్జిలతో రోడ్డుపై పడుకొని పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. దీంతో అప్రమత్తంగా ఉన్నపోలీసులు ఆయనను, తెదేపా నాయకులను బలవంతంగా అదుపులోకి తీసుకొని పరిస్థితిని చక్కదిద్దారు. అలాగే హిందూపురంలో తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మీనారాయణ, మున్సిపల్ మాజీ చైర్మన్ అనిల్‌కుమార్, మున్సిపల్ విపక్ష నేత రమేష్,రాష్ట్ర కార్యదర్శులు అంజినప్ప, ఆనంద్ తదితరులు రోడ్డుపై బైఠాయించిన నిరసన తెలుపగా వారిని పోలీసులు అదులోకి తీసుకోవడంజరిగింది. ముఖ్యమంత్రి దిష్టి బొమ్మను తో పాటు టైర్లు కాల్చి తెదేపా నాయకులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు హిందూపురం శాసన సభ్యులు బాలకృష్ణ చరవాణి ద్వారా అరెస్ట్ అయిన నాయకులను పరామర్శించి ధైర్యం చెప్పారు. పెనుకొండ నియోజక వర్గ కేంద్రంలో తెదేపా జిల్లా అధ్యక్షులు పార్థసారథి, తెదేపా రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సవితమ్మ, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప తదితరులను పోలీసులు అదుపులోకి తీసుకొని సొంతపూచీ కత్తుపై విడుదల చేశారు. అలాగే మడకశిర నియోజకవర్గ కేంద్రంలో మాజీఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిని,మాజీ ఎమ్మెల్యే ఈరన్న,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తిలను పోలీసులు గృహనిర్భంధం చేశారు. కదిరినియోజకవర్గ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యేలు కందికుంట వెంకటప్రసాద , చాంద్‌బాషాలను గృహ నిర్భంధం చేశారు. అయినప్పటికికంది కుంట తన అనుచరగణంతో పట్టణంలో ర్యాలీ నిర్వహించి పెద్ద ఎత్తు మహిళలతో పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించారు. ధర్మవరం నియోజకవర్గ కేంద్రంలో నిరసన చేపట్టిన మాజీమంత్రి పరిటాల సునీతను పోలీసులు అరెస్ట్ చేసిన అదనానంతరం సాయంత్రం విడుదల చేశారు. బాబు అరెస్టను ఆమె దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. ఈ మేరకు ఆయా నియోజకవర్గ కేంద్రాలు, మండల కేంద్రాలలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మల దహనం, టైర్లు దగ్ధం చేయడంతో ప్రజలు ఒకింత ఎలాంటి పరిణామాలుచోటు చేసుకుంటాయోనని భయాందోళనలకు గురయ్యారు. అయితే ఈ విషయంపై అప్రమత్తంగా ఉన్న పోలీసులు ఎక్కడికక్కడ నేతలను అరెస్ట్ చేయడంతో పాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టు దిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నారు.

## నాలుగు నెలల్లో అధికారం కోల్పోతానన్న అక్కసుతోనే..

- ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న జగన్
- మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి

**కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** మండలంలోని ఎర్రంపల్లి గ్రామంలో మాజీ శాసన సభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జగన్‌రెడ్డి లాంటి నేరగాడి చేతిలో మన రాష్ట్రాన్ని పెట్టాం. అప్పుడు అతను నేరగాళ్లంతా సమాజంలో స్వేచ్ఛగా తిరగాలి, నిజాయితీ గల వాళ్లు అన్యాయాన్ని ప్రశ్నించే వాళ్లు జైళ్లలో ఉండాలి. మొత్తంమీద రాష్ట్రం ఒకనేర సామ్రాజ్యం కావాలి అనే అనుకుంటాడు. అందులోనూ ఆ నేరగాడు ఒక సైకో జగన్‌రెడ్డి మన ముఖ్యమంత్రి. ఏదైనా ఉంటే పోలీసులు ముందస్తు నోటీసులు ఇచ్చి చర్యలు చేపట్టాలి. అలా కాకుండా తాడేపల్లి ఆదేశం మేరకు పోలీసులు అర్ధరాత్రి వెళ్లి హంగామా సృష్టించాల్సిన అవసరమేమొచ్చింది.. ? లోకేష్‌తోపాటు రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి నేతలను నిర్బంధించటం దుర్మార్గం. జగన్ సర్కార్ ప్రతిపక్షాలను వేదించటానికి ఇది పరాకాష్ట. మా అధినేత అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాను. ఏది ఏమైనా న్యాయం ధర్మం తప్పకుండా విజయం సాధిస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నానన్నారు.

## జగన్ దిష్టిబొమ్మను కాల్చిన తెదేపా నాయకులు


జగన్ దిష్టిబొమ్మను కాలుస్తున్న తెదేపా కార్యకర్తలు

**బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 09 ప్రభాత వార్త, :** నంద్యాలలో ఈరోజు చంద్రబాబు నాయుడును అరెస్ట్‌కు నిరసనగా తెదేపా మండల క్లస్టర్ ఇన్‌ఛార్జ్ 01 ఓబులేసు. బుడిమే పల్లి మాజి ఎంపిటీసి మండలంలోని తెదేపా కార్యకర్తలతో కలిసి బ్రహ్మసముద్రం సర్కిల్‌లో జగన్ దిష్టిబొమ్మను దహనంచేసి జగన్ డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు విషయం తెలుసుకొన్న పోలీసులు వారిని అరెస్ట్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

## నేడు ప్రజా కవి కాళోజీ జయంతి


ప్రజా కవి కాళోజీ (ఫైల్‌ఫోటో)

**కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** ప్రజా కవి కాళోజీ 1914 సెప్టెంబర్ 9న కర్ణాటకలోని బీజాపూర్ జిల్లాలోని రట్టిహళ్లి గ్రామంలో పుట్టాడు. కాళోజీ అసలు పేరు రఘువీర్ నారాయణ్ లక్ష్మికాంత్ శ్రీనివాసరావు రాం రాజా కాళోజీ, తెలుగు, ఉర్దూ, హిందీ, మరాఠీ, కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో రచయితగా ప్రఖ్యాతి గాంచాడు. తెలంగాణ భాష, యాసను తరతరాలకు తెలిసే విధంగా రచనలు చేశారు. అన్యాయాన్ని ఎదిరిస్తే నా గొడవకు సంతృప్తి, అన్యాయం అంతరిస్తే నా గొడవకు మ ఉక్తిప్రాప్తి అని ప్రకటించి ఉద్యమమే ఊపిరిగా జీవించాడు.

## చంద్రబాబు అరెస్టుకు నిరసనగా సీఎం చిత్రాలు దగ్ధం


సీఎం జగన్ చిత్రపటాన్ని దగ్ధం చేస్తున్న దృశ్యం


టీడీపీ నేతలను అరెస్టు చేస్తున్న పోలీసులు

**కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సిఐడి పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడంతో కళ్యాణదుర్గం మాజీ శాసనసభ్యుడు ఉన్నం హనుమంత రాయ చౌదరి ఆదేశా ల మేరకు పట్టణ పార్టీ అధ్యక్షుడు శర్మస్ ఆధ్వర్యంలో గాంధీ చౌక్‌లో జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటాలను దగ్ధం చేసి పెద్ద ఎత్తున నిరసన చేశారు. దీనిని పోలీసులు అడ్డుకుని స్టేషన్‌కి తరలించారు. ఈ కార్యక్రమంలో ఊటంకి రామాంజినే యులు, అక్కమ్మగార్ల మాజీ ఆలయ కమిటీ చైర్మన్ గొర్ల గోవిందు, పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి ఒంటిమిద్ది తలారి సత్తి, మాజీ కౌన్సిలర్ తిమ్మరాజు, మల్లిపల్లి నారాయణ, ముదిగల్లు మంజునాథ్‌రెడ్డి, 14వ వార్డు గోపాల్, అజయ్, 13వ వార్డు బూత్ కన్వీనర్, రామాంజినేయులు, 8వ శ్రీనివాసులు, ఒంటిమిద్ది గోపాల్, సన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## శెట్టూరు మండల టిడిపి నాయకుల ముందస్తు అరెస్ట్



**శెట్టూరు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** మాజీ ముఖ్య మంత్రి టిడిపి అధినేత చంద్ర బాబునాయుడు సిఐడి పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఆందోళనలకు సిద్ధమవుతున్న స్థానకి టిడిపి నేతలు శెట్టూరు మండలం పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని ప్రజా కోర్టులో వారికి గుణపాఠం తప్పదని టిడిపి నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శెట్టూరు సర్పంచు కుమార్, ములకలేడు ఎంపిటిసి లింగప్ప, మాజీ జడ్పిటిసి గురుప్రసాద్, మాజీ మండల కన్వీనర్లు నగేష్ యాదవ్, తిప్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు దేశం మండల నాయకులు అరెస్టు

**బెలుగుప్ప, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** మండల పరిధిలో నర్సాపురం గేటు వద్ద తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ప్రసాద్, మల్లికార్జునల ఆధ్వర్యంలో ఏపీ ముఖ్యమంత్రి సీఎం జగన్ డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేస్తుంటే ఎస్ఐ రామకృష్ణయ్య వారిని అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌లో ఉంచారు. ఈ సందర్భంగా జిల్లా బిసి కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ.. మా చంద్రబాబునాయుడు మచ్చలేనినాయకుడని, ఆనాడు రాజశేఖర్‌రెడ్డి ఎన్నోసార్లు కేసులు పెట్టినా కూడా ఏ కేసు గెలవలేదని, ఈ రోజు చంద్రబాబునాయుడుని అరెస్టు చేసి కోర్టుమెట్లు ఎక్కిస్తున్నాడని, తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. వెంటనే మా నాయకున్ని విడుదలచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


నర్సాపురం గేటు వద్ద ధర్నా చేస్తున్న టీడీపీ నాయకులు

## వైసీపీ చేతిలో రాజ్యాంగం అపహాస్యం

- వైసీపీకి అంతిమ యాత్ర - మచ్చలేని చంద్రుడు
- లక్షకోట్లు దోచిన దొంగ - అబ్బాయ్ గొడ్డలి వేటకు బాబాయ్ బలి


పోలీస్‌స్టేషన్ ఆవరణలో మాట్లాడుతున్న తెలుగు తమ్ముళ్ళు

**డి.హిరేహాళ్ సెప్టెంబరు 9 ప్రభాతవార్త :**
లక్షకోట్లు దోచిన దొంగ గొడ్డలి వేటతో బాబాయ్‌ని బలిగొన్న అబ్బాయ్ స్వేచ్ఛగా బయట తిరగవచ్చు ఇదేమిటి అన్యాయమని తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు నాగళ్ళి రాజు, మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, మండల బూత్ కమిటి కన్వీనర్ మోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. శనివారం ముందు జాగ్రత్తగా డి.హిరేహాళ్ ఎస్.ఐ. రంగడుయాదవ్ తెదేపా నాయకులు, కార్యకర్తలను 46 మందిని అరెస్టుచేసి పోలీస్టేషన్‌కు తరలించారు. ఈ నేపథ్యంలో తెదేపా నాయకులు పోలీస్టేషన్ ఆవరణలో వారు నిరసన వ్యక్తంచేసి మాట్లాడుతూ దుర్మార్గపు సిఎం జగన్ ఆదేశంతో తమ అధినేత చంద్రబాబు ను ఏపీ సి.ఐ.డి.అర్ధరాత్రి అక్రమ అరెస్టు తగదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ నాయకుడు తన 40 ఏళ్ళ రాజకీయ జీవితంలో మచ్చలేని నాయకుడుగా ఎదిగారని అవినీతికి కేరాఫ్ అడ్రస్సుగా ఆర్థిక నేరచరిత్ర కలిగిన సిఎం జగన్, తన అనుయాయులు ప్రధాన ప్రతిపక్షంపై కుట్రలు చేయడం పరిపాటిగా మారిందని ఎద్దేవాచేశారు. చంద్రబాబునాయుడు పాలనారపరంగా, వనరులు సృష్టించడంలో ఎందరికో ఆదర్శంగా నిలచి విజన్ ఉన్న నాయకుడిగా అందరిచేత మన్ననలు అందుకున్న తమ నాయకుడి అర్ధరాత్రి అరెస్టుతో సైకో సీఎం జగన్‌రెడ్డి దుర్మార్గం ఏపీ ప్రజలకు అర్థమైందన్నారు. తమ నాయకుడిని రాజకీయంగా ఎదుర్కోలేని సిఎం సీఐడీ, పోలీసులను ఉపయోగించి ఈ అరెసుల్టు చేయించి రాక్షసానందం పొందుతున్నారని వారు ఎద్దేవా చేశారు. వైసీపీ పార్టీకి రోజులు దగ్గరపడ్డాయని ప్రజలు పాడికట్టి అంతిమయాత్ర చేసే రోజులు ఇంకెంతో దూరం లేవని ప్రజల్లో తెదేపా ఆదరణను ఓర్వలేక 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా ప్రజలకు సుపరిపాలన, రాష్ట్రాభివృద్ధి అందించిన తమ అధినేతను అక్రమ అరెస్టుతో ఏమీ చేయలేరని తిరిగి తమనేత రాష్ట్ర ప్రజల ఆశీర్వాదం పొందుతారని వైసీపీని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మురడి, చెర్లోపల్లి ఎంపిటీసీలు గంగాధర, మొండి మల్లికార్జున, తెదేపా మండల మాజీ కన్వీనర్ మాకాశి వెంకటేశులు, నాయకులు శిరి, సెట్టి, గూలెప్ప, కనిగిరి వన్నూరుస్వామి, దొడగట్ట రామాంజనేయులు, శ్రీకాంత్‌రెడ్డి, విరుపాక్షిగైడ్, ఓబుళాపురం తామప్ప, సోమనగౌడు, బసప్ప, హనుమంతు, మల్లిగౌడ్, గోవిందు, కుమార్, విజయ్, బ్రంహానందరెడ్డి, దేవ, సురేష్, నరసింగ్‌నాయక్, మంజు, నరసింహ, రామన్న, నాగరాజు, మోహన్, సునీల్, సుధాకర్, రాజశేఖర్, మహేష్, రాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు నెలలు గడిచినా జీతాలు చెల్లించరా

- ఏపిటిఎఫ్ నేతల డిమాండ్

**శెట్టూరు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** బదిలీల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నూతన పాఠశాలల్లోకి వెళ్లి నాలుగు నెలలు గడిచినా నేటికీ జీతాలు చెల్లించలేదు. ఇందు కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 35వేల మంది ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులకు, ఎంటిఎస్ ఉపాధ్యాయులకు వారి కుటుంబ పోషణకు, పాఠశాలకు రావాలంటే కనీస చార్జీలు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాంకేతిక పరిజ్ఞానం కలిగిన నేటి కాలంలో జీతాలను క్యాడర్ స్ట్రెంత్ పేరుతో ఆలస్యం చేయడం సరికాదని వెంటనే పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల జీతాలనుచెల్లించాలని, ప్రతి నెల 1వ తేదిన జీతాలు చెల్లించాలని ఏపిటిఎఫ్ శెట్టూరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు విజయ్‌కుమార్, మురళీలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు కృష్ణ, రవి ట్రెజరర్ చంద్రశేఖర్, నాయకులు ఎర్రిస్వామి, ఈరన్న, వీరభద్ర, బషీర్, శ్రీనివాసులు, ఉమా మహేష్, షాషావలి, మోహన్, నగేష్, సిద్దగంగప్ప పాల్గొన్నారు.

## చంద్రబాబుఅరెస్ట్‌పై పెల్లుబికిన నిరసన

- రోడ్డుపై పడుకొని నిరసన తెలిపిన పల్లె


నాలుగురోడ్ల కూడలిలో ముఖ్యమంత్రిదిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న దృశ్యం

**కొత్తచెరువు,సెప్టెంబర్ 09, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన కొత్తచెరువులో తెదేపా నాయకులు తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయడంపై తెదేపా నాయకుల్లో నిరసన పెల్లుబికింది. ముఖ్యంగా చంద్రబాబు అరెస్ట్ ముమ్మాటికి కక్షపూరిత చర్య అని, ఈ నిరంకుల ప్రభుత్వం యొక్క ఆగడాలను అడ్డుకుంటామని మాజీ మంత్రి, తెదేపా పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పల్లె రఘునాథ్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అనంతపురంలోని గృహ నిర్బంధం నుండి ఎలాగో అలా కొత్తచెరువుకు చేరుకున్న ఆయన తెదేపా నాయకులు, కార్యకర్తలు మహిళతో పెద్ద ఎత్తున నాలుగు రోడ్ల కూడలిలో రోడ్డుపై పడుకొని నిరసన వ్యక్తం చేశారు. తొలుత ఉదయాన్నే విషయం తెలుసుకున్న తెదేపా శ్రేణులు దుకాణాలు మూయించిన బంద్ పాటించారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు వారిని ఎక్కడికక్కడ అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. అనంతరం పల్లె కొత్తచెరువుకు చేరుకోవడంతో తెదేపా శ్రేణులు ఒక్కసారిగా నాలుగుర్లో కూడలికి చేరుకొని ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేసిన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె నెహ్రూ విగ్రహం, ఎన్‌టిఆర్ విగ్రహాల వద్దకు చేరుకొని ముఖ్యమంత్రి డౌన్ డౌన్, అక్రమఅరెస్ట్‌లు ఆపాలంటూ కార్యకర్తలతో కలసి నినాదాలు చేశారు. వారిని వెంటనే పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. అనంరతం సాయంత్రం సొంత పూచీకత్తుపై వారిని విడుదల చేయడం జరిగింది.

## చంద్రబాబు అరెస్టుకు నిరసనగా తాడిమర్రిలో రాస్తారోకో


ధర్నా నిర్వహిస్తున్న దేశం నాయకులు

**తాడిమర్రి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా శనివారం తాడిమర్రిలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహించారు. పలు గ్రామాల నుంచి తాడిమర్రికి చేరుకున్న దేశం నాయకులు బస్టాప్‌లో బైటాయించి వైఎస్ జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పార్టీ కన్వీనర్ కూచి రాము, జనార్ధన్‌నాయుడు, రామానాయుడు, మల్లికార్జున, తెలుగుదేశం పార్టీజిల్లా ఉపాధ్యక్షులు ముంటిమడుగు హర్ష, గణేష్ తదితరుల ఆధ్వర్యంలో అభిమానులు గంటకుపైగా రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా జగన్ దిష్టి బొమ్మను దగ్ధం చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తాడిమర్రి ఎస్సై లక్ష్మినారాయణ పలువురిని అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

## ప్రత్యేక పూజలు అందుకుంటున్న స్వామి


స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**బొమ్మనహాళ్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**
మండల పరిధిలోని నేమకల్లు గ్రామంలో వెలిసిన పవిత్ర పుణ్యక్షేత్రమైన ఆంజినేయస్వామి ఆలయంలో శ్రావణమాసం 4వ శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు అనిల్ స్వామి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. స్వామివారికి వేదమంత్రాలతో పన్నీటి స్నానాలు ఆచరించి ఆలయంలో భక్తుల దర్శనార్థమై కొలువై ఉంచినట్లు వారు తెలిపారు. స్వామిదర్శనార్థమై వచ్చిన భక్తాదులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈఓ నరసింహారెడ్డి తెలిపారు. భక్తులకు కాంతారావు, దీపక్‌రెడ్డి, వారి కుటుంబ సభ్యులు ఉచిత అన్నదానం ఏర్పాటు చేసినట్లు అన్నదాన కమిటీ చైర్మన్ రామాంజినేయులు తెలిపారు. గ్రామంలో భక్తులకు వాహనాల పార్కింగ్, ప్రత్యేక దర్శనాలు ఏర్పాటు చేసినట్లు సర్పంచు పరమేశ్వర తెలిపారు.

## చంద్రబాబు అరెస్టుపై తెలుగు తమ్ముళ్లు ఆగ్రహం

ముందస్తు అరెస్టుల వల్ల ఉద్యమం ఆగదన్న తెలుగు తమ్ముళ్లు


ప్రధాన రహదారిపై నిరసన తెలుపుతున్న టీడీపీ తమ్ముళ్లు


పోలీసుల అదుపులో టీడీపీ నాయకులు

**బొమ్మనహాళ్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** మండల పరిధిలోని తెలుగు తమ్ముళ్లు శుక్రవారం ఉప్పరహాళ్ క్రాస్, ఉంతకల్లు క్రాస్ ఉద్దేహాళ్, గోనేహాళ్ క్రాస్, గోవిందవాడ బొమ్మనహాళ్ పోలీస్‌స్టేషన్ సమీపంలో మండల కన్వీనర్ బలరామిరెడ్డి ఆధ్వర్యంలో చంద్రబాబు అరెస్టుకు నిరసన తెలిపినట్లు వారు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని అరెస్టు చేయడం ఎంత వరకు సబబని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ నాయకులను అర్థరాత్రి సమయంలో నిద్రలేపి పోలీస్‌స్టేషన్‌కు తరలించడం ఇది ఎంత వరకు సమంజసం అంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. అరెస్టులు చేయడం వల్ల జగన్ తవ్విన గుంతలో తానే పడతారని వారు ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు రాష్ట్ర రైతు ఉపాధ్యక్షులు కె.కేశవరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ ధనుంజయ, నియోజకవర్గ రైతు అధ్యక్షులు ఎర్రగుంట్ల వెంకటేషులు, మండల యూత్ రైతు అధ్యక్షులు రాము, అప్పారావు, సైకిల్ షాపు హనుమంతు, కురుబ నాగరాజు, ఉద్దేహాళ్ నవీన్, మాజీ సర్పంచు కేశవప్ప, మాజీ సింగల్ విండో అధ్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున, నర్సరీ శ్రీనివాసులు, నాగరాజు స్వామి, మజ్జిగ నాగరాజు, మోహన్, గోరంట్ల వెంకటేషులు, సులేమాన్, కొల్లాపురం బాబు, సంజప్ప, దర్గాహొన్నూరు బాషా, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

## కంబదూరు సిల్క్ స్కాంలో ఎవరి పాత్ర ఎంత?




**కంబదూరు, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త**
యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, నైపుణ్యాభివృద్ధి శిక్షణ పేరిట 2017-18 సంవత్సరంలో స్కిల్ డెవలప్‌మెంట్‌లో భాగంగా కంబదూరులో ఒక శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటుచేసేందుకు ఒక కోటి 20 లక్షల రూపాయలకు అప్పట్లో ప్రతిపాదనలు పంపారు. అయితే గత ప్రభుత్వం 96 లక్షల రూపాయలు మంజూరు కాగా, యువతకు ఉద్యోగులు ఇప్పిస్తామని తూతూ మంత్రంగా కంప్యూటర్ శిక్షణ ఇచ్చి నిర్వహణ యాజమాన్యాలు లక్షలాది రూపాయలు నొక్కేసినట్లు పెద్ద ఆరోపణలు వినిపిస్తున్నాయి. రూర్బన్ పథకంలో భాగంగా కంప్యూటర్ శిక్షణ, డ్రైవింగ్, టైలరింగ్, వంటి శిక్షణలోభాగంగా అధికారులతో చేతులు కలిపి నిర్వహణ ప్రైవేటు యాజమాన్యాలు లక్షలాదిరూపాయలు అవినీతికి పాల్పడినట్లు అభియోగాలు ఉన్నాయి. స్కిల్ డెవలప్‌మెంట్‌పై మొదటి విడతలో అధికారులు సామాజిక తనిఖీ నిర్వహించగా సరైన రికార్డులు సమర్పించకపోవడంతో కంబదూరు సిల్క డెవలప్‌మెంట్‌పై భారీగా నిధులు దుర్వినియోగం అయినట్లు గతంలో అధికారులు మీడియాకు వెల్లడించారు. అయితే ఇప్పటి వరకు కూడా కంబదూరులో స్కిల్ డెవలప్‌మెంట్ పేరిట శిక్షణ నిర్వహించిన అంశాలకు సంబంధించి బిల్లులకు ఆధారాలు లేకపోవడంతో భారీ స్థాయిలో ప్రభుత్వ ధనం దుర్వినియోగం అయ్యిందని పలువురు ప్రజలు వాపోతున్నారు. ఇందులో సంబంధిత యాజమాన్యాలు కలసి రూ.50 లక్షలకు పైగా లూటీ చేశారని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. శిక్షణ కొరకు కొనుగోలు చేసిన పరికరాల్లో కూడా నకిలీ బిల్లులు సృష్టించినట్లు ప్రజల్లోచర్చ నడుస్తోంది. ఇదే అంశానికి సంబంధించి కంబదూరులో గతంలో విధులు నిర్వహించిన అధికారులను వివరణ కొరగా సామాజిక తనిఖీ అధికారులకు ఇప్పటి వరకు రికార్డులు సమర్పించలేదని తెలిపారు. గతంలో స్కిల్ డెవలప్‌మెంట్‌లో భాగంగా విడుదలైన నిధులను ఓ ప్రైవేటు సంస్థకు మళ్ళించారని, అప్పటి నుండి నిధులు ఏమయ్యాయో తమకు తెలియదని అంటున్నారు. అధికారులు చెప్పే వివరాల ప్రకారం స్కిల్ డెవలప్‌మెంట్‌లో ఏమాత్రం యువతకు శిక్షణిచ్చారో అర్థం చేసుకోవచ్చు. స్కిల్ డెవలప్‌మెంట్‌లో ఎవరి అవినీతి పాత్ర ఎంత అని తెలియాలంటే సిఐడిఅధికారులు దర్యాప్తు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఈ స్కాంలో నకిలీ బిల్లులు, ఇన్‌వాయిస్‌లు సృష్టించి 241 కోట్ల రూపాయల అవినీతికి పాల్పడినట్లు అభియోగం మోపుతూ ఎపి విపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అరెస్ట్ చయడంతో ఈ విషయం అందరిలో చర్చనీయాంశంగా మారింది.

## తాడిమర్రిలో శ్రీకృష్ణుని గ్రామోత్సవం



**తాడిమర్రి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**
శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఈ నెల 6వ తేదిన ప్రతిష్ఠించిన శ్రీకృష్ణుని విగ్రహాన్ని శనివారం తాడిమర్రి గ్రామంలో ఊరేగించారు. ఈ సందర్భంగా శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగేశ్వరుల ఆధ్వర్యంలో ఆయన భక్తులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ హైస్కూల్ సమీపంలోని వీరభద్రస్వామి గుడి వద్ద ప్రత్యేక వేదికను ఏర్పాటు చేసి నాలుగు రోజులపాటు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహించారు. వనివారం స్వామివారిని ఊరేగించి భక్తులు తీర్థప్రసాదాలు, భగవద్గీత శ్లోకాలను అందించారు. త్రైతసిద్ధాంతం ప్రతి ఒక్కరూ స్వీకరించి శ్రీకృష్ణుని అనుగ్రహాన్ని పొందాలని, ప్రబోధన సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక తాడిమర్రిశాఖ వారు కోరారు. ఈ కార్యక్రమంలో ముదిగుబ్బ, బత్తలపల్లి, తాడిమర్రి తదితర గ్రామాల నుంచి 100 మందికిపైగా భక్తులు పాల్గొన్నారు.

## రాజీలకు లోక్ అదాలత్ చక్కటి పరిష్కారం

- పుట్టపర్తి సివిల్ జడ్జి రాకేష్


లోక్ అదాలత్ నందు జడ్జి రాకేష్, న్యాయవాదులు

**శ్రీసత్యసాయి జిల్లా (వైద్యం), సెప్టెంబర్ 09, ప్రభాతవార్త**
రాజీ కాదగ్గ కేసులకు లోక్ అదాలత్ చక్కటి పరిష్కారం చూపుతుందని పుట్టపర్తి జూనియర్ సివిల్ జడ్జి రాకేష్ పేర్కొన్నారు. శనివారం జడ్జి రాకేష్ అధ్యక్షతన పుట్టపర్తిలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐపిసి ఎన్ఐ యాక్ట్ క్రింది 4 చెక్‌బౌన్స్ కేసులు, రెండు ఎంసికేసులు, 6 సివిల్ కేసులు, ఇందులో ఆర్థిక లావాదేవీలకు సంబంధించి 4, ఇపి కేసు 1, పిఎల్‌సిఎస్ కేసులు 2, బ్యాంకు రుణాల కేసులు 13 కలుపుకొని 209 కేసులకు లోక్‌అదాలత్ ద్వారా పరిష్కారం చూపించారు. ఇందులో జరిమాన మొత్తం రూ.2,58,900 సీజ్డ్ మొత్తం క్రింద రూ.1,97,180లు, అలాగే ఎస్‌టిఎస్ క్రింద 137 కేసులకు జరిమాన విధింపు ద్వారా ముగింపు లభించింది. అనంతరం జడ్జి రాకేష్ మాట్లాడుతూ, కేవలం చిన్నపాటి తగాదాలు, మనస్పర్థల మూలంగా పట్టింపులకు పోయి కేసులు నమోదు చేసుకొని ఎళ్ళ తరబడి కోర్టుల చుట్టూ తిరుగుతూ నష్టపోకుండా ఇరువర్గా మధ్య రాజీ కుదర్చడం ద్వారా కేసులకు పరిష్కారం చూపుతున్నామన్నారు. తద్వారా కక్షిదారుల మధ్య సత్సంబంధాలు నెలకొని శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు దోహదం చేస్తుందన్నారు. లోక్‌అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని జడ్జి రాకేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి బార్ అధ్యక్షులు కత్తి గంగి రెడ్డి, న్యాయవాదులు అతావుర్ రహిమాన్, శ్రీనివాసులు, లెక్కల యదుభూషణ్, నాగేంద్ర, పూజారి ప్రసాద్, ఇందిర,నాగార్జున, బిందు మహేశ్వరి, భారతి రెడ్డి, అర్బన్ సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, క్రిమినల్ క్లర్క్ మారుతి, కోర్టు కానిస్టేబుల్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్కడికక్కడ టిడిపినాయకుల అరెస్ట్


తెదేపా నేతలను అరెస్ట్ చేస్తున్న పోలీసులు



**పుట్టపర్తిటౌన్, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త**
టిడిపి అధినేత, మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును శనివారం తెల్లవారుజామున అరెస్ట్ చేయడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. శనివారం తెల్లవారుజామునే టిడిపినాయకులు ఎక్కడికక్కడ అరెస్ట్‌లు చేశారు. జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో ఆ పార్టీ పట్టణ కన్వీనర్ రామాంజినేయులు, నాయకులు శ్రీరామ్ రెడ్డి, గూడూరు ఓబులేసు, ఊరువాకిలి సురేష్, మాల మనోహర్, గంగాధర్ నాయుడు, సామకోటి ఆదినారాయణ, బొమ్మయ్య, శ్రీరామ్ నాయక్, దయ్యాల ఉమాపతి, సుబ్రహ్మణ్యం, తదితరులు అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు. గణేష్ సర్కిల్‌లో ఆందోళన చేస్తున్న టిడిపి నాయకులను పట్టణ సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు అరెస్ట్ చేసి రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సిఎం డౌన్‌డౌన్, సైకోపోవాలి సైకిల్ రావాలి, అంటూ నినాదాలు ఇచ్చారు. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నల్లమాడ బస్టాండ్‌లో నిరసన తెలుపుతున్న తెదేపా శ్రేణులను నల్లమాడ పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఆందోళనలు ఉంటాయని ముందస్తుగా తెల్లవారుజాము నుండే పుట్టపర్తి ఆర్‌టిసి డిపో బస్సులను నిలిపివేశారు. ఉదయం నుండి సాయంత్రం నాలుగుగంటల వరకు బస్సులు నిలిపివేశారు.

## వైఎస్ఆర్‌టిఎఫ్ తలపుల మండల కమిటీ ఎంపిక


ఎమ్మెల్సీని సత్కరిస్తున్న వైఎస్ఆర్‌టిఎఫ్ నాయకులు, కార్యవర్గ సభ్యులు

**శ్రీసత్యసాయిజిల్లా, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త ప్రతినిధి:**
వైఎస్ఆర్‌టిఎఫ్ తలుపుల మండల కమిటీని ఎమ్మెల్సీ కల్పలత సమక్షంలో ఎన్నుకున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అశోక్‌కుమార్ రెడ్డి, జిల్లా ప్రధనా కార్యదర్శి పి.వి.రమణారెడ్డిలు తెలియజేశారు. వైఎస్ఆర్‌టిఎఫ్ తలుపుల మండల అధ్యక్షులుగా జె.డి.వనలత, ప్రధాన కార్యదర్శిగా సి.సునీల్‌కుమార్, కోశాధికారిగా భూదేవి, గౌరవాధ్యక్షులుగా భయ్యారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎ.హరినాథ్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎం.మహమ్మద్ యూనస్, జి.పాండురంగారెడ్డి, సి.సుబహాన్,శ్రీరాములు, రామ్మోహన్ రెడ్డి, కార్యదర్శులుగా రామ్మోహన్, అనిల్‌కుమార్, శ్రీనివాసులు, రాజకుమారి,శ్రీరామ్‌రెడ్డి, జిల్లా కౌన్సిలర్లుగా ఎం.హరిబాబు, ఎం.గంగన్న, నాగరత్నమ్మ, శివప్రసాద్ రెడ్డి, ఎం.ముహ మ్మద్ అష్వాక్,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ సంఘం అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని, ప్రభుత్వానికి, ఉపాధ్యాయులకు మధ్య వారధిగా ఉండి సమస్యల పరిష్కారాని కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ పుల్లారెడ్డి, రాష్ట్రనాయకులు జంషిద్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంద్రప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, నాయకులు జమీర్, ముహమ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టుపై భగ్గుమన్న అనంత టిడిపి శ్రేణులు

- ప్రభుత్వం బేషరతుగా క్షమాపణ చెప్పి విడుదల చేయాలని డిమాండ్



చంద్రబాబుకు అరెస్టుకు నిరసన తెలియజేస్తున్న టిడిపి నేతలు



**అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు అరెస్టుపై అనంత పురం టిడిపి శ్రేణులు భగ్గుమన్నా యి. శనివారం తెల్లవారుజామున నంద్యాలలో చంద్రబాబునాయుడుని సిఐడి అధికారులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేయడం పట్ల ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా టిడిపి నాయకులు శ్రేణులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. అందులో భాగంగా అనంత టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున శ్రీకంఠం సర్కిల్ సప్తగిరి సర్కిల్ క్లాక్ టవర్ వద్ద ప్రభుత్వం దిష్టిబొమ్మలను దహనం చేసి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, నగర మహిళా అధ్యక్షురాలు విజయశ్రీరెడ్డిలు మీడియాతో మాట్లాడుతూ.. కక్షసాధింపులో భాగంగానే చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడంపై తీవ్రస్థాయిలో ప్రభుత్వం తీరుపై మండి పడ్డారు. అరెస్టుకు నిరసనగా పాతూరు మార్కెట్ సమీపంలోని వాటర్ ట్యాంకు ఎక్కి ఆత్మహుతికి అయిన సిద్ధమని వెంటనే చంద్రబాబుని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వన్‌టౌన్ సిఐ రెడ్డప్పని అరెస్టు చేసి నాలుగవ పట్టణ పోలీస్‌స్టేషన్‌కు తరలించి అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా సరిపూటి రమణ మాట్లాడుతూ.. మీరు ఎటువంటి కేసులు పెట్టినా నిర్బంధాలు చేసినా ఉద్యమాన్ని ఆపలేరన్నారు. ప్రజల్లో తెలుగుదేశం పార్టీకి వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక ఇలాంటి పిరికి పంద చర్యలకు పాల్పడుతున్నారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి రాబోయే కాలంలో ఇంతకు ఇంత మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు. ఈ కార్య క్రమంలో నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, జయం బాషా, మాజీ కార్పోరేటర్ సరళ, సున్నం శ్రీనివాసులు, రవిచౌదరి, దేవి, సుజాతమ్మ తదితర టిడిపి నేతలు పాల్గొన్నారు.

## జెఎల్ మురళీ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన దీక్ష



నిరసనలు తెలియజేస్తున్న టీడీపీ నేతలు

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టును నిరసిస్తూ టిడిపి రాష్ట్ర కార్యదర్శి అనంతపురం అర్బన్ బ్యాంకు చైర్మన్ జె.ఎల్.మురళీధర్ శాంతియుత నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మురళీ విలేకరులతో మాట్లాడుతూ.. చంద్రబాబునాయుడుపై రాష్ట్ర ప్రభుత్వం కుట్రపూరితంగా అక్రమ కేసులు బనాయించడం, తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో వస్తున్న ఆదరణ తట్టుకోలేక చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు బనాయించడంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ నిరసన కార్యక్రమానికి బయల్దేరుతున్న విషయం తెలుసుకున్న పోలీసులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి అర్బన్ బ్యాంకు చైర్మన్ జెఎల్ మురళీధర్‌ని వారితోపాటు మాజీ కాపు కార్పోరేషన్ డైరెక్టర్ రాయల్ మురళీ, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు లక్ష్మి నరసింహ, ఎన్‌బికె.ఫ్యాన్స్ అధ్యక్షులు శ్రీధర్‌రాయల్, అర్బన్ బ్యాంకు డైరెక్టర్ వెంకటాద్రి, అనిల్‌నాయుడు, సునీల్ రాయల్, తదితర నాయకుల్ని తెల్లవారుజామున 5 గంటల నుంచి అనంతపురం పట్టణంలో ఉన్న పోలీస్‌స్టేషన్‌లు అన్ని తిప్పుతూ చివరికి నాలుగో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో పోలీసులు ముందస్తు అరెస్ట్ చేయడం జరిగింది.

## చంద్రబాబు అరెస్టును తీవ్రంగా ఖండించిన తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్వప్న



తేదేపా జాతీయ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఆదేశాల మేరకు కుట్ర పూర్తిగా అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడం పట్ల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యానికి ఇది చీకటి రోజు అని ఆంధ్రప్రదేశ్ చరిత్రలో అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు నాయుడుని అక్రమ కేసులు బనాయించి తెల్లవారుజామున అరెస్టు చేయడం దారుణమన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా అక్రమ అరెస్టులను ఛేదించుకుని బయటికి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రబాబునాయుడిపై నింద వేయడం సూర్యుని వెలుగుకు అరచేతిని అడ్డం పెట్టడం లాంటిదని, ఈ దుర్మార్గపు ప్రభుత్వం తెలుగు ప్రజలకు భేషరతుగా క్షమాపణలు చెప్పి చంద్రబాబునాయుడు తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## ఆధారాలు లేకుండా చంద్రబాబును ఎలా అరెస్టు చేస్తారు



దండు శ్రీనివాసులును బలవంతంగా అరెస్టు చేస్తున్న పోలీసులు

**శింగనమల, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం కేసులో ఎటువంటి ఆధారాలు లేకుండా టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడును ఎలా అరెస్టు చేస్తారని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు రాష్ట్రప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శనివారం మండల కేంద్రంలోని ఆర్టీసి బస్టాండ్ వద్ద తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుని అక్రమ కేసులు నమోదు చేసి అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ శాంతియుతంగా ధర్నా చేస్తున్న టీడీపీ నేతలను పోలీసులు అరెస్టు చేసి శింగనమల పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా తెలుగు యువత రాష్ట్ర అధికకార ప్రతినిధి దండు శ్రీనివాసులు మాట్లాడుతూ.. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం పెద్ద కుంభకోణమని, ఇందులో ప్రచారం తప్పా వాస్తవం లేదు. ఎలాంటి అవినీతి లేని కేసులో రాజకీయ కుట్రతోనే చంద్రబాబును అరెస్టు చేశారని ఆయన విమర్శించారు. ఇలాంటి అక్రమ అరెస్టులకు భయపడేది లేదు. దీనిపై న్యాయ పోరాటం చేస్తామని, ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటామని ఆయన సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు పి.జీలాన్, సి.వెంకటేష్, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, బిసి.సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణ, బండి పరుశురామ్, బెస్త నారాయణస్వామి, అనంతనేని చౌదరి, మాజీ ఎంపిటిసి మల్లికార్జున, దేరంగుల శంకరయ్య, మహ్మద్‌గౌస్, ముతవల్లి భాషా, కాయల సురేష్‌యాదవ్, ప్రసాద్‌నాయక్, రాజాబాబు, జడేజా, గ్రామ కమిటీ అధ్యక్షులు బండి వెంకటనారాయణ, కుమార్, పుల్లయ్య, నల్లప్ప, శివ, ముని, రంగస్వామి, చిన్నమసూద్, శివశంకర్, బాబావలి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 30లోపు దరఖాస్తు చేసుకోండి

**అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

డా.బిఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, ప్రాంతీయ కేంద్రం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అనంతపురంలో డిగ్రీ బిఏ/బికాం/బిఎస్సీ/ఎంఎ, ఎమ్మెస్సీలో చేరడానికి ఈ నెల 30వ తేది వరకు గడువు ఉందని, ప్రవేశాల కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ డా.ఎ.శేషారెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. పూర్తి వివరాలకు 7382929602 నెంబర్‌కు సంప్రదించాలని ఆయన సూచించారు.

## బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపి తలారి రంగయ్య, ఆలూరు సాంబశివారెడ్డి

**శింగనమల, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**



పనులను పరిశీలిస్తున్న రంగయ్య, సాంబశివారెడ్డి

మండల పరిధిలోని తరిమెల గ్రామం నుంచి తాడిపత్రి నియోజకవర్గ పెద్దవడుగూరు మండలం చిట్టూరు గ్రామానికి రూ.3.76 కోట్ల ఎంపి నిధులతో నూతనంగా నిర్మిస్తున్న (తరిమెల నుంచి చిట్టూరు రోడ్డు) బ్రిడ్జి నిర్మాణ పనులను శనివారం రాత్రి ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, అనంత ఎంపి తలారి రంగయ్యలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కక్ష సాధింపుతోనే చంద్రబాబు అరెస్టు

- నెగిటివ్ యాటిట్యూడ్‌తో పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్
- నేటి పిఏసీ సమావేశంతో ఉద్యమ కార్యచరణతో ముందుకొస్తాం..
- జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురం అర్బన్ ఇన్‌చార్జ్ టి.సి.వరుణ్




మాట్లాడుతున్న జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురం అర్బన్ ఇన్‌చార్జ్ టి.సి.వరుణ్

**అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం మంట కలిసిపోయింది. ప్రతిపక్ష నేతలు ప్రజల్లో తిరగకుండా అణిచివేయాలన్న కుటిల దుర్బుద్ధితో ప్రభుత్వం వ్యవహరించడం సిగ్గుచేటు. అక్టోబర్ మాసంలో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌పట్ల పోలీసులు ఏ విధంగా వ్యవహరించారు. ప్రజలందరూ చూశారు. అయ్యా ఇదేమిటని ప్రశ్నించిన జనసేన నాయకులపై అత్యాయత్నం కేసులు పెట్టి జైల్లో పెట్టారు. తాజాగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విషయంలో ప్రాథమిక ఆధారాలు కూడా చూపకుండా అర్ధరాత్రి అరెస్టు చేసే విధానాన్ని అనంతపురం జిల్లా జనసేన పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా అధ్యక్షులు, అర్బన్ ఇన్‌చార్జ్ టిసి వరుణ్ అన్నారు. శనివారం స్థానిక సప్తగిరి సర్కిల్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్, కార్యక్రమాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్ మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికార బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఒక నెగిటివ్ యాటిట్యూడ్‌తో పాలన సాగిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఎక్కడ అభివృద్ధి లేదు. ఒక పరిశ్రమ స్థాపన లేదు. యువతకి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేవు, మహిళ సాధికారత అసలే కానరాదు. అన్ని వైఫల్యాలతో ప్రజల గోడు పోసుకుంటున్న ముఖ్యమంత్రి ప్రతిపక్షాలకు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక అధికార యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకుని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం దుర్మార్గపు చర్య అన్నారు. నేడు జరిగే జనసేన పిఏసి సమావేశంలో భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణతో ప్రజాస్వామ్యాన్ని విధ్వంసం చేస్తున్న వైసీపీ మెడలు వంచుతామని టిసి.వరుణ్ హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంకేశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిలు కుమ్మర నాగేంద్ర, కార్యదర్శులు జయమ్మ, అవుకు విజయ్‌కుమార్, ముప్పూరి కృష్ణ నగర ప్రధాన కార్యదర్శిలు మేదర వెంకటేష్, రొళ్ల భాస్కర్, వెంకటనారాయణ, నగర కార్యదర్శిలు అంజి, వడ్డే వెంకటేష్, వెంకటరమణ, ఆకుల అశోక్, ఆకుల ప్రసాద్, వీరమహిళ దాసరి సరిత, నాయకులు హిద్దు, సల్మాన్, చిన్న, మధు, షామీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపికి రావాలంటే పాస్‌పోర్ట్ కావాలి

- జనసేన కార్యనిర్వహణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్

**అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్‌కు రావాలంటే రాష్ట్రంలోని ప్రతిపక్ష నేతలకు పాస్‌పోర్ట్ కావాలా.. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంపూర్ణ ఆధారాలు చూపకుండా అరెస్టు చేయటాన్ని ఖండిస్తూ, ఆయనకు సంఘీభావం తెలిపేందుకు విజయవాడకు బయల్దేరిన జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రత్యేక ఫ్లైట్ టేకాఫ్ కాకుండా అడ్డుకోవడం దుర్మార్గపు చర్యని జనసేన కార్యనిర్వహణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్ అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజా స్వామ్యం ఖూనీ అయిందన్నారు. రాష్ట్రంలో వైసీపీ తప్ప మరొక పార్టీ ఉండ కూడదన్న దురుద్దేశ్యంతోనే ముఖ్యమంత్రి ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నారని మండి పడ్డారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ను అడ్డుకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని భవాని రవికుమార్ హెచ్చరించారు.

## చంద్రబాబు అరెస్టును ఖండించిన దేగల

**శింగనమల, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**



జాతీయ రహదారిపై నిరసన తెలుపుతున్న టీడీపీ నేతలు

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు అరెస్టును అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి తీవ్రంగా ఖండించారు. ఈ రోజు రాష్ట్రంలో చీకటి రోజు అని అన్నారు. అరెస్టుకు నిరసనగా శింగనమల మరువకొమ్మ వద్ద జాతీయ రహదారిపై శాంతియుత నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు ప్రజల్లోకి వెల్తూ సంక్షేమపథకాలను వివరించడాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఓర్వలేకనే అక్రమంగా అరెస్టు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ మాసుల్ చంద్రమోహన్, పెద్దనాగముని, కోయగూర పెద్దన్న, దాల్ వీరనారాయణ, బాల్‌రెడ్డి, రవీంద్రనాథ్, చిరంజీవి, బోయ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడు అరెస్టును నిరసిస్తూ ధర్నా




చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ ధర్నా నిర్వహిస్తున్న తెదేపా నాయకులు

**ఆత్మకూరు సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టులను నిరసిస్తూ శనివారం ఆత్మకూరులో తెదేపా నాయకులు ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా తెదేపా నాయకులు సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ నినాదాలు ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాకపోకలకు అంతరాయం కలిగించారు.ఈ సంఘటన తెలుసుకున్న ఆత్మకూరు ఎస్ఐ జనార్ధన్ ధర్న చేస్తున్న సంఘటన స లాన్నికి చేరుకొని తెదేపా నాయకులను స్థానిక పోలీసుస్టేషన్‌కు తరలించారు.ఈ కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు,కార యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాకీర్ కొట్టాలలో యూత్ కన్వీనర్ డాక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

గ్రామ ప్రజల ఆరోగ్య రక్షణే మా ముఖ్య లక్ష్యం: డాక్టర్ కె. శ్రీనివాసులు



పేద ప్రజలకు వైద్య పరీక్షలను పరివేక్షిస్తున్న యూత్ కన్వీనర్ డాక్టర్ శ్రీనివాసులు , ప్రజాప్రతినిధులు

**అనంతపురం రూరల్, సెప్టెంబర్09ప్రభాతవార్త:**



పేద ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

అనంత రూరల్ మండలం కక్కలపల్లికాలనీ పంచాయితీ సచివాలయం 3 పరిధిలో నివసించే ప్రజల ఆరోగ్యాలను రక్షించడమే మా ముఖ్య లక్ష్యమని రూరల్ మండల యూత్ కన్వీనర్ డాక్టర్ కె. శ్రీనివాసులు పేర్కొన్నారు. కక్కలపల్లికాలనీ పంచాయితీ సచివాలయం 3 పరిధిలోని జాకీర్ కొట్టాలలోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం కిమ్స్ సవేరా వారు మండల యూత్ కన్వీనర్ డాక్టర్.కె. శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి గ్రామంలోని పేద ప్రజలకు జిఆర్‌బిఎస్, బి.పి. ఇసిజి, 2డి ఎకో గుండె డాక్టర్ నాగరాజు గుండెకు సంబందించిన చికిత్సలు చేసి వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా యూత్ కన్వీనర్ డాక్టర్ కె.శ్రీనివాసులు మాట్లాడుతూ కక్కలపల్లి కాలనీ గ్రామంలోని వివిధ కాలనీలో నివసించే ప్రజల ఆరోగ్యాలను రక్షించడం కోసం రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాస్‌రెడ్డి సహయ సహకారంతో కిమ్స్ సవేరా ఆసుపత్రి వారితో కలసి ఉచిత వైద్య శిబిరంను ఏర్పాటు చేసి గుండె వ్యాధితో భాదపడుతున్న ప్రజలకు జిఆర్‌బిఎస్, బిపి, ఇసిజీ, 2డి ఎకో గుండె డాక్టర్లు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్య క్రమంలో జెడ్పీటిసి చంద్రకుమార్, సర్పంచ్ తేజశ్వణీ, వార్డు సభ్యులు హనుమంతురావు, సలీం, వెంకటేష్, రెడ్డప్ప, రామస్వామి, అన్ను,బెస్త వెంకటేస్,ఆర్ఎంపి డాక్టర్ భాష,కిమ్స్ సవేరా సిబ్బంది ఆరీఫ్,నర్మద గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ టిడిపి శ్రేణుల రాస్తారోకో



టిడిపి నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

**పామిడి, సెప్టెంబర్ 09 ప్రభాతవార్త**

ఆంధ్రేప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడును ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయటమంటే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయటమేనని టిడిపి రూరల, పట్టణ కన్వీనర్లు ముసలిరెడ్డి, జింకల రామకృష్ణ, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ కత్రిమల ప్రభాకర్‌చౌదరీ, నగరపంచాయతీ మాజీ చైర్మెన్ గౌస్‌ఫీర, జిల్లా కార్యదర్శి జింకల సంజీవ, రాజేష్‌నాయక్, మైనార్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్‌రఫీ మండిపడ్డారు. భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో నంద్యాల జిల్లాలో పర్యటిస్తున్న మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడును ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయటాన్ని నిరశిస్తూ శనివారం ఆపార్టీ పట్టణ, రూరల్ ప్రాంతాల శ్రేణులు వేర్వేరుగా రాస్తారోకో నిర్వహించి చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని.. సిఎం డౌన్ డౌన్.. సిఎం డౌన్ డౌన్ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేయటంతో ఏఎస్ఐ వలి ఆద్వర్యంలో పోలీసులు అక్కడకు చేరుకుని ఆందోళన కారులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ప్రజాసామ్య వ్యవస్థను మంటగలుపుతున్న జగన్మోహన్‌రెడ్డికి తగిణ గునపాఠం నేర్పటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని రాబోవు ఎన్నికల్లో పతనం తప్పదని హెచ్చరించారు.

## మాజీ సీఎం చంద్రబాబు అరెస్టు అప్రజాస్వామికం

- సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్

**అనంతపురం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో**



సీనియర్ రాజకీయ వేత్త, ఎపి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును అరెస్టు చేయడాన్ని సిపిఐ జిల్లాకార్యదర్శి జాఫర్ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు శనివారం మీడియాకు ఓ ప్రకటన విడుదల చేశారు. చంద్రబాబు అరెస్టులో రాజకీయ కక్ష సాధింపు ఉందని ప్రజాస్వామ్యంలో ఇలాంటి దుర్మార్గపురాజకీయాలకు చోటు లేదన్నారు. ఎఫ్ఐఆర్‌లో పేరు లేకుండా సరైన నోటీసు ఇవ్వకుండా ప్రతిపక్ష నేతను అరెస్టు చెయ్యడం చట్ట విరుద్దమన్నారు. రాజకీయంగా ఎవరి పట్ల ఇలాంటి కక్ష సాధింపు చర్యలు చేపట్టినా ఆయా ప్రభుత్వాలకు పుట్టగతులుండవన్నారు. ప్రజాస్వామ్యం వ్యవస్థలో ఓ మాజీ ముఖ్యమంత్రిని ఇబ్బంది కలిగించేలా చేయడం భావ్యం కాదన్నారు. మాజీ సీఎం చంద్రబాబునాయుడును సాధారణ వ్యక్తి లా అరెస్టు చేసిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని జాఫర్ పేర్కొన్నారు.

## సమాజ అభివృద్ధికి కృషి చేయాలి

-రిటైర్డ్ ట్రాన్స్‌కో ఎస్ఇ ముజాహిరుద్దీన్

-ఘనంగా పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళన దృశ్యం

**అనంతపురం, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త బ్యూరో:**

సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమవంతుగా కృషి చేయాలని రిటైర్డ్ ట్రాన్స్‌కో ఎస్ఇ ముజాహిరుద్దీన్, పలువురు వక్తలు పేర్కొన్నారు. శనివారం అనంతపురం ప్రధాన నగరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1973-74-75 బ్యాచ్‌లకు చెందిన 10వ తరగతి ఉర్దూ విభాగం పూర్వ విద్యార్థుల సమ్మేళనంను కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ట్రాన్స్‌కో ఎస్ఇతో పాటు హైదరాబాద్ రిటైర్డ్ ఎఓ పోలీస్ శాఖ ఉద్యోగి నిజాముద్దీన్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా అనేక సంవత్సరాల కలుసుకున్న వారు తమచిన్ననాటి జ్ఞాపకాలు, అలనాటు మధుర స్మృతులను స్మరించుకున్నారు. కళాశాల ప్రాంగణంలో కలియతిరిగి ఉర్దూ విభాగం గురువుల విద్యాబోధనలు, ఆనాటి అనుబంధాలను నెమరు వేసుకున్నారు. ఈ మేరకు ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల అభివృద్ధిలో భాగంగా తమ వంతు సహాయ సహకారాలు అందించాలని, సమాజాభివృద్ధిలో తమ వంతు భాగస్వాములై పేద విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తులు ఇతరాత్ర అవసరాలు తీర్చే విధంగా బాధ్యతలు తీసుకోవాలని తీర్మాణించారు. భవిష్యత్తులో కూడా ఇదే తేది నాటికి తిరిగి సమావేశమై యేడాది పాటు పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల గురించి తెలుపవలసిందిగా కోరారు. హైదరాబాద్, బొంబాయి, బెంగుళూరు, తదితర ప్రాంతాల నుండి పూర్వ విద్యార్థులు 60 మంది దాకా ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంకు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఉర్దూ కవి మరియురిటైర్డ్ ఇంజనీర్ హిదాయతుల్లా, ఇక్బాల్, సలీం, ఖురైషా బాను, అఫ్రోజ్ బేగం, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, టీచర్లు పాల్గొన్నారు.

## మీ నైపుణ్యాలను అభివృద్ధి పరచుకోండి





మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డా.టి.సూర్యశేఖర్‌రెడ్డి, హాజరైన విద్యార్థులు

**రాప్తాడు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

మండల పరిధిలోని హంపాపురం గ్రామ సమీపాన ఉన్న శ్రీవేంకటేశ్వర ఇన్స్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో ప్లేస్‌మెంట్ అవకాశాలు ఎలా సన్నద్ధం అవ్వాలి అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని కళాశాల కరస్పాండెంట్ వి.బిఆర్.శర్మ, వైస్ చైర్మన్ వెన్నెపూస రవీంద్రారెడ్డి, చైర్మన్ బి.వి.కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల సీఈఓ ఆనంద్‌కుమార్, ప్రిన్సిపాల్ డా.టి.సూర్యశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. టిక్వర్క్స్ కంపెనీలో సీనియర్ అకౌంట్ ఆఫీసర్ అయిన ఎస్వి.సూర్యతేజ ప్లేస్‌మెంట్ అవకాశాలు ఎలా ప్రిపేర్ అవ్వాలి, కంపెనీలు ఎలా ఎంపిక చేస్తాయి అనే అంశం మీద అవగాహన కల్పించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డి.రాఘవరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న వైసీపీ

**అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**



జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శ పత్తి చంద్రశేఖర్

అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకుని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేస్తోంది. రాష్ట్రంలో జరుగుతున్న దుశ్చర్యను ప్రజాస్వామ్య బద్ధంగా నిలదీయాలనుకున్న జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ విజయవాడకు వస్తున్న ప్రత్యేక ఫ్లైట్‌ను టేక్ ఆఫ్ కాకుండా అడ్డుకునే ప్రయత్నం చేయడం హేయమైన చర్యని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్ అన్నారు. గత ఏడాది అక్టోబర్ మాసంలో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ప్రజల్లో తిరగకుండా ఓ హోటల్‌కే పరిమితం చేశారన్నారు. ఇప్పుడు మరోసారి పవన్ క ళ్యాణ్ చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తుంటే మరొకసారి అడ్డుకోవడం దుర్మార్గపు చర్య అన్నారు. వైసీపీ ఆక్రుత్యాలను జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ప్రజల్లోకి తీసుకెళ్లి తగిన గుణపాఠం చెబుతామని పత్తి చంద్రశేఖర్ హెచ్చరించారు.

## ఎంఈఓల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



నూతన కార్యవర్గం

**అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

నగరంలోని ఉపాధ్యాయ భవన్‌లో శనివారం ఉమ్మడి అనంతపురం జిల్లా మండల విద్యాశాఖ అధికారుల సంఘం అధ్యక్షులు కృష్ణయ్య అధ్యక్షతన, ప్రధాన కార్యదర్శి వజియ్‌కుమారి, సీనియర్ ఎంఈఓ మల్లికార్జున ఎన్నికల పరిశీలకులు ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా మండల విద్యాశాఖ అధికారుల సంఘాన్ని ప్రస్తుత కార్యవర్గం విరివింపజేసి, నూతన తాత్కాలిక కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. త్వరలో జరిగే మండల విద్యాశాఖ అధికారుల సమావేశంలో పూఇర్తస్థాయి కార్యవర్గం ఎంపిక జరుగుతుంది. అప్పటి దాకా తాత్కాలిక కార్యవర్గం సంఘం పనులు చేస్తుందని సంఘం జిల్లా అధ్యక్షులు కృష్ణయ్య తెలిపారు.

## చంద్రబాబును అరెస్టు చేయడం దురార్మర్గపు చర్య

- మాజీ ఎమ్మెల్యే అత్తారుచాంద్‌బాషా



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే అత్తారు చాంద్‌బాషా

**కదిరి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడును అరెస్టు చేయడం దుర్మార్గపు చర్యగా భావిస్తున్నామని, మాజీ ఎమ్మెల్యే అత్తారుచాంద్‌బాషా తెలిపారు. చంద్రబాబును అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ శనివారం పట్టణంలో రోడ్డుపై భైటాయించి నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు మాజీ ఎమ్మెల్యే అత్తారు చాంద్‌బాషాను, తెలుగుదేశ ంపార్టీ నాయకులను అరెస్టు చేసి యుపిఎస్ స్టేషన్‌కు తరలించారు. అక్కడే నిరసన వ్యక్తం చేసి అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు ఎన్నో అభివృద్ది కార్యక్రమాలు చేపట్టారని, మచ్చలేని నాయకున్ని అవినీతి ఆరోపణలు అంటగట్టి అరెస్టు చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## గడప వద్దే తెలుగుదేశం పార్టీ నాయకులు అరెస్ట్

- పోలీస్ స్టేషన్‌కు తరలింపు




టిడిపి నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించిన పోలీసులు

**తనకల్లు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు నంద్యాలలో అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తూ తనకల్లు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మండల కేంద్రంలోని ధర్నా చేయడం జరిగింది. పోలీసులు భారీగా మోహరించి ధర్నా చేసు న్న టిడిపి కార్యకర్తలను, నాయకులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో కన్వీనర్ రెడ్డిశేఖర్‌రెడ్డి, శ్రీసత్యసాయి జిల్లా టిడిపి బిసి సెల్ వైస్ ప్రెసిడెంట్ సోంపాలెం నాగభూషణ, ప్రదాన కార్యదర్శి నాగేంద్ర ప్రసాద్, క్లస్టర్ ఇన్‌చార్జ్ మల్లికార్జున, శంకర్‌నాయుడు, హరినాయక్, వార్డు మెంబర్ దామోదర్, ఈతోడు మురళి, ఎక్స్ బాలప్ప, శ్రీధర్‌రెడ్డి, మైనార్టీ నాయకులు జియ్య, ఫకీర్ సాబ్, రెడ్డి ఖాన్, ఎస్సి సెల్ చిన్నప్ప, ఓబులేసు, నరసింహులు, మాజీ సర్పంచ్ చిలకల షామీర్, రమేష్, రమణ తదితరులు భారీ ఎత్తున ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఖతర్నాక్.. సీఎం వైఎస్ జగన్

- నోటీసులు ఇవ్వకుండా చంద్రబాబును అరెస్టు చేయాల్సిన అవసరం ఏమిటి..?- కరుడు కట్టిననేరస్తుడు వైఎస్ జగన్ - ఏ మాత్రం తప్పు చేయని చంద్రబాబును ముద్దాయిగా చూపుతూ అరెస్టు చేయడం దుర్మార్గం - ప్రజా స్వామ్యంలో రాజకీయాలకు తావుండదు - టౌన్ పోలీస్‌స్టేషన్‌లో నిరసన తెలియజేస్తున్న కందికుంట వెంకట ప్రసాద్


పట్టణ పోలీస్‌స్టేషన్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న కందికుంట టీడీపీ శ్రేణులు


భారీగా చేరుకున్న టీడీపీ నేతలు

**కదిరి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

భారతదేశ రాజకీయ చరిత్రలో ఖతర్నాక్ ఆద్మీ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని చంద్రబాబుపై నేర ఆరోపణలు రుజువు కాకుండా అప్రజాస్వామికంగా అరెస్టు చేయడం దుర్మార్గపు చర్య అని ప్రజల్లో తిరుగుతున్న చంద్రబాబును అర్థరాత్రి పోలీసులు వచ్చి అరెస్టు చేయడం దౌర్భాగ్యమని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తూ శనివారం తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి కందికుంట వెంకట ప్రసాద్ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. సైకో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాక్షసత్వ ఆలోచనలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అరెస్టును పూర్తిస్థాయిలో తప్పుబడుతున్నామన్నారు. ప్రజాస్వామ్యంలో రాజకీయాల్లో కక్షలకు తావు ఉండకూడదని, కక్షసాధింపు చర్యల్లోభాగంగా ఆయనకు ఏ మాత్రం సంబంధం లేని కేసుల్లో అత్యంత అనాగరికంగా, అప్రజాస్వామికంగా తెల్లవారుజామున 3 గంటల సమయంలో ప్రజాక్షేత్రంలో ఉన్నటువంటి వ్యక్తిని ఎవరో నేరస్తుడు పారిపోతున్నట్లు వెంటాడి నిద్రలేపి మరీఅరెస్టు చేసిన విధానం ఈ ముఖ్యమంత్రి రాక్షస ఆలోచనకు దర్పణం పడుతోందని తీవ్రస్థాయిలో ఆరోపించారు. దీనిని ప్రజాస్వామ్య వాదులు పూర్తి స్థాయిలో వ్యతిరేకించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేయాల్సిన అవసరం ఏముందన్నారు. పోలీసు వ్యవస్థ అనేది రాజకీయాలకు అతీతంగా పని చేయాల్సిన అవసరం ఏముందని, ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయి ఈ విషయం గుర్తించుకుంటే మంచిదన్నారు. ఒక పార్టీకి జాతీయ అధ్యక్షులు, రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకుడు ఏ మాత్రం గౌరవం లేకుండా అసందర్భంగా కనీసం సమాధానం చెప్పకుండా అరెస్టు చేయడం అనేది పూర్తిస్థాయిలో తప్పుబడుతున్నామన్నారు. అక్రమ అరెస్టులకు భయపడే పరిస్థితుల్లో ఎవరూ లేరని, హింసకు తావు ఇవ్వమని, అహింస పద్దతిలో నిరసన వ్యక్తం చేస్తామని తెలిపారు. కరుడు కట్టిన నేరస్తుడు వైఎస్ జగన్ అని ఇలాంటి ముఖ్యమంత్రి ఉండటం రాష్ట్ర ప్రజలు చేసుకున్న దురదృష్టకరమన్నారు. ఈయనకున్న ముద్ర రాష్ట్రంలో అందరిపై నెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి నేర చరిత్ర కలిగిన ముఖ్యమంత్రి అవసరమా అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో ఈయన పాల్పడిన దుశ్చర్యలకు వ్యతిరేకంగా తీర్పు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. అంతకు ముందు కందికుంట నివాసానికి పోలీసులు చేరుకుని గృహ నిర్బంధం చేశారు. అనంతరం బయటికి వచ్చిన కందికుంట పట్టణ పోలీస్‌స్టేషన్‌లో నిరసన కారక్యక్రమం టీడీపీ శ్రేణులతో కలసి చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి తాటిచెర్ల మాబుసాబ్, నాయకులు నర్సరి లక్ష్మీపతినాయుడు, రాజేంద్రనాయుడు, పర్వీన్‌భాను, మనోహర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# బాబు అరెస్టుకు నిరసనగా పోలీస్‌స్టేషన్‌లోనే నిరసన దీక్ష

- మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి

- ఉదయం ఆరు గంటలకే అరెస్టు చేసి మూడవ పట్టణ పోలీస్‌స్టేషన్‌కు తరలింపు

- స్టేషన్‌లోనే సాయంత్రం వరకు సాగిన నిరసన దీక్ష - నగరంలో పలుచోట్ల ధర్నాలు నిరసనలు


టీడీపీ నేతల అరెస్టు, నిరసనల దృశ్యాలు



**అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా టిడిపి శ్రేణులు భగ్గుమన్నాయి. నగరమంతా పలు చోట్ల ధర్నాలు నిరసనలు నిర్వహించారు. అనంతరం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరిని ఆయన నివాసంలో ఉదయం ఆరు గంటలకే పోలీసులు అరెస్టు చేసి మూడవ పట్టణ స్టేషన్‌కు తరలించారు. చౌదరి ఆయన నివాసంలో ఉదయం అరెస్టు చేసి 3వ పట్టణ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీంతో ఆయన పోలీస్‌స్టేషన్‌లోనే నిరసన దీక్ష చేపట్టారు. ఉదయం నుంచి ఏమి తీసుకోకుండా ఉండడంతో ఆయన పూర్తిగా నీరసించి పోయారు. పోలీసులు చెప్పినా వినకుండా సాయంత్రం వరకు నిరసన దీక్ష చేపట్టారు. ఆయనకు సంఘీభావంగా నగరంలోని కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున హాజరై నిరసన దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి మీడియాతో మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకుడు నారాచంద్రబాబునాయుడు అరెస్టు దుర్మార్గమని, కక్ష సాధింపు ధోరణితో అరెస్టు చేస్తున్నారని, రాష్ట్రంలో ప్రజా స్వామ్యం మంట కలుస్తోందని, కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఏ ఆధారాలు లేకపోయినా, కేవలం కక్ష సాధింపు ధోరణితో అరెస్టులకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ సాకే గంపన్న, దేవళ్ల మురళీ, దళవాయి వెంకటనారాయణ, సిమెంట్ పోలన్న, డిష్ నాగరాజు, డాక్టర్ లక్ష్మిప్రసాద్, స్వామిదాస్, దాసరి శ్రీధర్, గోళ్ల పరంధామయ్య, గోళ్ల సుధాకర్‌నాయుడు, తెలుగు మహిళలు స్వప్న, విజయశ్రీరెడ్డి, బుల్లే శివబాల, గాండ్ల విశాలాక్షి, జానకి, సరళ, దేవి తదితరులు పాల్గొన్నారు.



ఆయన స్టేషన్‌లోనే నిరసన దీక్షకు దిగారు. పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టులు చేసి నాయకులను కార్యకర్తలను స్టేషన్లకు తరలించారు. ఉదయం మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పెద్ద ఎత్తున కార్యకర్తలు అక్కడకు చేరుకుని స్టేషన్ ఎదుట నిరసనలు తెలిపారు. ముఖ్యమంత్రి డౌన్‌డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో అక్కడ ఉద్రిక్తవాతావరణం నెలకొంది. పోలీసులు అదనపుబలగాలను మోహరించి, కార్యకర్తలను అక్కడి నుంచి పంపడంతో ఉద్రిక్తత తగ్గింది. మరోవైపు జిల్లాలో బస్సులు తిరగకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

**నగరంలో పలు చోట్ల నిరసనలు** : నగరంలో పలు చోట్ల కార్యకర్తలు నిరసనలు తెలిపారు. టవర్‌క్లాక్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. మరోవైపు సప్తగిరి సర్కిల్ వద్ద తెలుగు యువత నాయకులు బంగినాగ ఆధ్వర్యంలోనిరసన కార్యక్రమం నిర్వహించారు. పాత ఊళ్లో వాటర్‌ట్యాంక్ ఎక్కి సరిపూటి రమణ, ముక్తియార్ నిరసన తెలియజేశారు. నిరసనలు తెలిపారు. వారిని ఎక ్కడికక్కడ పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

**స్టేషన్‌లోనే దీక్ష చేసిన ప్రభాకర్‌చౌదరి** : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును అరెస్టు చేయడంతో టవర్‌క్లాక్ గాంధీ విగ్రహం వద్ద శాంతియుత నిరసనలు చేయడానికి వెళ్తున్న తరుణంలో అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్

# పావగడ తాలూకాను కరువు ప్రాంతంగా ప్రకటిస్తాం

- రాష్ట్ర హోం శాఖ మంత్రి డాక్టర్ జి.పరమేశ్వర్


కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న హోం మంత్రి

**పావగడ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

తుమకూరు జిల్లాలోని ఆరు తాలూకాలను కరువు తాలూకాలుగా ప్రకటించాలని ముఖ్యమంత్రి సిద్దరామయ్యతో సమావేశాన్ని నిర్వహించామని వచ్చే వారంలో పావగడ తాలూకాను కచ్చితంగా కరువు ప్రాంతంగా ప్రకటిస్తామని రాష్ట్ర హోం మంత్రి డాక్టర్ జి.పరమేశ్వర్ తెలిపారు. శనివారం తాలూకాలో 147 కోట్ల రూపాయల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన నిర్వహించి అనంతరం గురు భవన మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ప్రసంగిస్తామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు గ్యారెంటీ పథకాలను అమలు చేసిందన్నారు. శక్తి యోజన ద్వారా ఇప్పటి వరకు 51 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేసినట్లు తెలిపారు. కోటి 10 లక్షల మంది మహిళలు గృహ లక్ష్మి యోజన పథకం ద్వారా లబ్ది పొందినట్లు తెలిపారు. పావగడకు రింగు రోడ్డు కల్పిస్తామిన హామీ ఇచ్చారు. తుంగభద్ర, అప్పరభద్రయోజన ద్వారా త్వరలోనే తాగునీటిని అందించి శాశ్వతంగా తాగునీటి సమస్యను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గానికి 2వేలు ఇండ్లను మంజూరు చేయాలని కోరారు. పావగడ పట్టణానికి 500 ఇండ్లు మంజూరు కానున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వెంకటరమణప్ప, జిల్లా పంచాయితీ సీఈఓ ప్రభులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీనివాస్, ఎస్పీ అశోక్, తహశీల్దారు వరదరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధేష్‌బాబు, బత్తినేని నాని, మానం శెంకటస్వామి, శంకర్‌రెడ్డి, రవి, రాజేష్, వివిధ శాకల అధికారులు పాల్గొన్నారు.

# సాక్ష్యాధారలతో దొరికిన బాబు

- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

**నల్లమాడ, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త**

స్కిల్ డెవలప్‌మెంట్ ముసుగులో సీమన్స్ కంపెనీలతో ఓ ప్రాజెక్టుకు రూ.3356 కోట్లతో చంద్రబాబు ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుందని, ఈ ఒప్పందం ప్రకారం 90 శాతం సీమెన్స్ పెట్టుబడి, 10 శాతం ప్రభుత్వ పెట్టుబడిపెడుతున్నట్లు ప్రచారం చేసుకున్నారన్నారు. కానీ సీమెన్స్ మాత్రం ఒక్కపైసాకూడా పెట్టుబడిపెట్టలేదని, అయితే చంద్రబాబుమాత్రం అధికారుల పై ఒత్తిడితెచ్చి జిఎస్‌టితోకలిపి రూ.371 కోట్లు విడుదల చేయించాడన్నారు. ఆ తరువాత డబ్బులను షెల్ కంపెనీల ద్వారా చంద్రబాబు అండ్ గ్యాంగ్ జేబుల్లోకి వెళ్ళిందని, ఈ అవినీతిపై విచారణజరిపిన సిఐడి సాక్ష్యాధారాలతో చంద్రబాబును అరెస్ట్ చేసినట్లు తెలియజేశారు.

# మిన్నంటిన టీడీపీ నిరసనలు..!

- వజ్రకరూరు పోలీస్ స్టేషన్ ముందు పెద్దఎత్తున ఆందోళన

- రాగులపాడువద్ద రోడ్డుపై టైరు కాల్చి రాకపోకల అడ్డగింత


పోలీస్ స్టేషన్ ముందు ఆందోళన చేస్తున్న టీడీపీ నాయకులు

**ఉరవకొండ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త** : టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అరెస్టుపై నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూరు మండలంలో శనివారం టీడీపీ శ్రేణుల ఆందోళనలు, నిరసనలు మిన్నంటాయి. పార్టీ మండల కన్వీనర్ నూతేటి వెంకటేష్ ఆదేశాలతో మండల వ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి నిరసన తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌వద్ద టీడీపీ డాక్టర్ సెల్ నాయకులు తమ్మినేని నాగభూషణ, చాబాల ఎర్రిస్వామి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు నిరసన తెలిపారు. రాగులపాడు గ్రామంవద్ద ఉరవకొండ-గుంతకల్లు ప్రధాన రహదారిపై ప్యాపిలి నాగేంద్ర, వన్నూరుస్వామి తదితరుల నాయకత్వంలో పార్టీ శ్రేణులు టైరు కాల్చి వాహనాల రాకపోకలను అడ్డుకున్నారు. గంజికుంట వద్ద ప్రధాన రోడ్డుపై పార్టీ పార్లమెంటు కార్యదర్శి సుధాకర్ ఆధ్వర్యంలో ఆందోళన కొనసాగింది. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ జగన్ కక్ష పూరితంగా చంద్రబాబును అరెస్టు చేయించాడని ఇందుకు ఆయన భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. ప్రజలు వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడటానికి సిద్దంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మీసాల వన్నూరుస్వామి, నారాయణస్వామి, జయసింహ, ప్రశాంత్‌రెడ్డి, సుధాకర్, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పైప్‌లైన్ లీకేజీకు మరమ్మతు చేయించిన సర్పంచ్

-ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు పట్టించుకోకపోవడంపై అసహనం

**ఉరవకొండ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

మండల పరిధిలోని రేణిమాకులపల్లి గ్రామంలో పగిలిపోయిన తాగునీటి పైప్‌లైన్‌కు గ్రామసర్పంచ్ బోయరామాంజినేయులు శనివారం మరమ్మతులు చేయించారు. పైప్‌లైన్ పగిలిపోయి నీరు వృధాగా పారుతుండటంతో పక్కనవున్న కరెంటు స్తంభం కూలిపోయే పరిస్థితి ఏర్పడటంతో ఆయన సొంత డబ్బు ఖర్చు పెట్టి వాలంటీర్లతో కలిసి పైప్‌లైన్‌కు మరమ్మతులు చేయించి ప్రమాదాన్ని నివారించారు. ఈ సందర్బంగా సర్పంచ్ బోయ రామాంజినేయులు మాట్లాడుతూ 3 రోజుల క్రితం పైప్‌లైన్ పగిలిపోయిందని దీంతో ఆ ప్రాంతంలోని కరెంటు స్తంభం కూలిపోయే పరిస్థితులు ఏర్పడగా పైప్‌లైన్‌ను మరమ్మతులు చేయించాలని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు, కాంట్రాక్టర్‌ను కోరినా వారు పట్టించుకోలేదన్నారు. దీంతో గత్యంతరంలేని పరిస్థితుల్లో వాలంటీర్లతో కలిసి పైప్‌లైన్‌కు మరమ్మతులు చేయించామన్నారు. సమస్య పట్ల అధికారులు ఇంత నిర్లక్ష్యం వహించడం సరైంది కాదని ఆయన వాపోయారు.


పైప్‌లైన్ లీకేజీకు మరమ్మతులు చేయిస్తున్న సర్పంచ్ బోయ రామాంజినేయులు

# ప్రజారోగ్యానికి ప్రాధాన్యత

- ఎంపి రంగయ్య, ఎమ్మెల్యే వైవిఆర్


ఆసుపత్రిలో నూతన బ్లాక్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

**గుత్తి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా ప్రజానీకానికి వైద ్య సేవలు అందించేందుకు వైకాపా ప్రభుత్వం, ప్రాధాన్యతనిస్తూ కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు ఎంపీ తలారి రంగయ్య, ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డిలు పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల ప్రాంగణంలో శనివారం నూతనంగా 1.90 కోట్ల ఖర్చుతో నిర్మించిన 50 పడకల అదనపు బ్లాక్‌ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా, పేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల ఇన్‌ఛార్జ్ శ్రీనివాసులతో పాటు గుత్తి మున్సిపల్ ఛైర్మన్ వన్నూర్‌బి, గాండ్లపెంట ఎంపిపి విశాలాక్షి, మార్కెట్‌యార్డ్ ఛైర్మన్ సునీల యాదవ్, గుత్తి పట్టణ మరియు మండల కన్వీనర్లు హుసేన్‌పీరా, గోవర్ధన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసి ప్రవీణ్‌కుమార్ యాదవ్, మాజీ మార్కెట్‌యార్డ్ ఛైర్మన్ మల్లయ్య యాదవ్, జిల్లా సీనియర్ నాయకులు క్రషర్ మధుసూదన్‌రెడ్డి, బేడల వెంకట్రాముడు, హాస్పిటల్ కమిటి సభ్యులు సుభాష్‌రెడ్డి, డా॥ నాగే ంద్ర, రంగస్వామి, భీమలింగా, డా॥ గోపాల్‌రెడ్డి, సప్తగిరి, మునిసపల్ కౌన్సిలర్లు నజీర్, వాల్మీకి, శివరాం, వరదరాజులు, కెవి.రమణ, నరేష్, వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్టుతో వెల్లువెత్తిన నిరసనజ్వాలలు

- ముఖ్యమంత్రి దిష్టిబొమ్మలు దహనం - తెదేపా జిల్లా అధ్యక్షులు బి.కె.పార్థసారథి,రాష్ట్ర కార్యానిర్వాహక కార్యదర్శి సవిత అరెస్టు - ఎక్కడిక్కడ గృహనిర్బంధాలు, అరెస్టులు


రోడ్డుప నిరసన తెలియజేస్తున్న సవిత

**పెనుకొండ సెప్టెంబర్ 09 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడును సిఐడి అధికారులు స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో అరెస్టు చేసిన నేపథ్యంలో పెనుకొండ నియోజకవర్గం వ్యాప్తంగా నిరసన జ్వాలలు వెల్లువెత్తాయి. మండల కేంద్రాల్లో తెలుగుదేశం శ్రేణులు ముఖ్యమంత్రి దిష్టిబొమ్మలను దహనం చేశారు. శనివారం తెల్లవారు జామునే పోలీసులు తెలుగుదేశం నాయకులు, ముఖ్య కార్యకర్తల ఇళ్లకు చేరుకుని గృహ నిర్బంధం చేశారు. పోలీసులు ఎక్కడిక్కడ నిర్భందం చేసినప్పటికీ నాయకులు, కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి నిరసనలు, ధర్నాలు చేపట్టారు. శ్రీసత్యసాయిజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బి.కె.పార్థసారథి పట్టణంలోని అంబేద్కర్ కూడలిల్లో రోడ్డుపై భైఠాయించి నిరసన చేపట్టారు.సీఐ కరుణాకర్ అధ్వర్యంలో పోలీసులు నిరసనకారులను అదుపులోకి తీసుకుని సోమందేపల్లి పోలీసుస్టేషన్‌కు తరలించారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత నాయకులు, కార్యకర్తలతో మడకశిరా రోడ్డు పై భైఠాయించి నిరసన చేపట్టారు. పోలీసులు ఆమెను, ఇతర నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేసి పెనుకొండ పట్టణ పోలీసుస్టేషన్‌కు తరలించారు. గోరంట్లలో మాజీ ఎంపి నిమ్మలక్రిష్టప్పను పోలీసులు గృహనిర్బంధం చేశారు. రొద్దం, సోమందేపల్లి, పరిగి, గోరంట్ల మండలాల్లో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు రోడ్లుపైకి వచ్చి ఆందోళన చేపట్టారు. పోలీసులు ఆందోళనకారులను అదుపులోకి తీసుకుని ఆయా స్టేషన్లకు తరలించారు. పెనుకొండ స్టేషన్‌ల్లో రొద్దం మండల నాయకులు టైలర్ అంజనేయులు సొమ్మసిల్లి పడిపోయారు. సోమందేపల్లి స్టేషన్‌ల్లో హిందూపురం పార్లమెంట్ మహిళా అధ్యక్షులరాలు సుబ్బరత్న నిరసించి సొమ్మసిల్లిపడిపోయారు. సాయంత్రం సొంతపూచీకత్తు పై అందరినీ విడుదల చేశారు.


ఎమ్మెల్యే ఇంటిముందు దిష్టిబొమ్మ దహనం చేస్తున్న దృశ్యం

**ఎమ్మెల్యే ఇంటిముందు ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం** : తెలుగుదేశం నాయకులు సవిత వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శంకరనారాయణ ఇంటిముందు ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. పెనుకొండ మడకశిర రోడ్డుపై భైరాయించి ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎస్‌ఐ రమేష్ తన సిబ్బందితో ఘటన స్థలానికి వచ్చి నిరసనకారులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ అధికారప్రతినిధి రఘువీరాచౌదరి ఆధ్వర్యంలో అంబేద్కర్ కూడలిలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం చేశారు. వీరందరిని సోమందేపల్లి పోలీసుస్టేషన్‌కు తరలించారు.

**ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజాలు** : సవిత ఆధ్వర్యంలోఆపార్టీ శ్రేణులు పట్టణంలోని ఆంజనేయస్వాయి దేవాలయంలో చంద్రబాబునాయుడికి మనోధైర్యం కల్పించాలని, వెంటనే విడుదల కావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కార్మిక చట్టాల సవరణ.. కార్పోరేట్లకు మేలు

- సిఐటియు జిల్లా సదస్సులో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు



మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు

**పెనుకొండ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

కేంద్రప్రభుత్వం కార్మిక చట్టాల సవరణ కార్పోరేట్లకు మేలుచేసేవిధంగా ఉన్నాయని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు పేర్కొన్నారు. శనివారం పెనుకొండ పట్టణంలో సత్యసాయి డిగ్రీ కళాశాలలో సిఐటియు జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులకు 8 గంటల పనిదినం నుంచి 12 గంటలు పెంచేందుకు చట్టాలు సవరణ చేస్తున్నారన్నారు. అసంఘటిత రంగంలో కార్మికులను నర్వీరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పూనుకుందన్నారు. కార్మికశాఖ ఉన్నటువంటి అధజకారాలు తొలగించడం ద్వారా కార్మిక శాఖ యాజమాన్యాలకు యాజమాన్య శాఖగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక వ్యతిరేక విధానాలపై భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతున్నామన్నారు. రాష్ట్రంలో మూడు లక్షల మంది కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులు ఉంటే 2000మంది కార్మికుల్లో రెగ్యులర్ చేసి రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటూ ఉందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మిక, ఉద్యోగులకు ఓపిసి కాకుండా జిపిఎస్‌ను బలవంతంగా ఒప్పించేందుకు కార్యచరణ చేపట్టిందన్నారు. వాటర్ వర్క్ స్కీం కార్మికులకు జీతాలు లేని పరిస్థితి నెలకొందన్నారు. కార్మికులకు బకాయిలు జీతాల కోసం నిరసన చేపట్టినందుకు కార్మికులను కేసులు బనాయించడానికి రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలు కార్మికులు రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ది చెప్పడానికి ఎన్నికల్లో సిద్దమవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, జిల్లాప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటేష్, రమేష్, సాంబ, నరసింహులు, శ్రీదేవి, లక్ష్మినారాయణ, బాబా తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్టు ప్రజాస్వామ్యానికి ఊపిరి

- నిప్పు అని చెప్పుకునే చంద్రబాబు తుప్పు అని తేలింది- నగర పంచాయితీ చైర్మన్ ఉమర్ ఫరూక్


మాట్లాడుతున్న వైసీపీ నాయకులు

**పెనుకొండ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో చంద్రబాబు అరెస్టు ప్రజాస్వామ్యానికి ఊపిరి లాంటిదని పెనుకొండ నగర పంచాయితీ చైర్మన్ ఉమర్ ఫరూక్ పట్టణ పార్టీ కన్వీనర్ బోయ నరసింహులు అన్నారు. శనివారం చంద్రబాబునాయుడు అరెస్టుపై వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలు ఏదైతే చంద్రబాబు 420 అని అంటున్నారో అది రుజువైన పవిత్ర దినం నేడన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్‌స్కాంలో ఏ1 ముద్దాయిగా దొరికిపోయిన చంద్రబాబు ప్రపంచ సృష్టికర్తను అని చెప్పుకునే బాబు సూరికింద పడి విలవిల కొట్టుకుంటున్నాడని ఎద్దేవాచేశారు. 14సంవత్సరాల ముఖ్యమంత్రి అనుభవం తనను 420గా మార్చిందే తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. సిఐడి డిపార్ట్‌మెంట్‌పై ప్రజలు హర్షాతిరేఖాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. విద్యావంతులకు నాణ్యమైన నైపుణ్యాలను (స్కిల్) అందించాల్సిన విషయంలోనే దొంగతనం చేస్తే వారికి ఎలాంటి నైపుణ్యం వస్తుందో, అలాంటి వారు బయట ప్రపంచంలో చేసే పనులలో ఎంత నాణ్యత ఉంటుందో ఊహించడానికే భయం వేస్తోందన్నారు. స్కిల్‌ను దొంగతనం చేయడం అంటే, విద్యావంతులను అంధకారంలో తోసి వేయడమే అని ఆందోళన వ్యక్తం చేశారు. దొంగతనం, మోసం చేసిన వారు ఎంతటి వారైనా, ఎవరైనా ఎంతకాలమో తప్పించుకోలేరన్నది రుజువైందన్నారు. విషయాన్ని తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఎంత తొందరగా గుర్తిస్తే అంత మంచిది. ఇలాంటి మోసగాళ్లను శాశ్వతంగా రాజకీయాల నుంచి పారద్రోలకపోతే సమాజం మనుగడ ప్రశ్నార్థకమవుతుందన్నారు. తన పరిపాలనలో విచ్చలవిడి అవినీతిని ఏరులై పారించిన చిత్ర ఇతనితోనే ముగిసిపోవాలని ప్రజలు ప్రతిజ్ఞ చేయాలన్నారు. అధికారాన్ని అడ్డంగా, స్వప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటే ఆ అధికారమే నిన్ను అంధకారంలో పడేస్తుందని ధ్వజమెత్తారు. చట్టం ముందు అందరూ సమానమే అని రుజువు చేసిన వైసీపీ ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సునీల్‌కుమార్, కౌన్సిలర్లు రఘునాథరెడ్డి, కిష్టప్ప, బోయ బాబు, శ్రీరాములు, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.